

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | గురువారం 29-05-2025 | సంపుటి - 24 | సంచిక - 26 | రూ : 4 | పేజీలు: 8


## కలలు పెద్దవని కంగారొద్దు!



- సంకల్పం బలంగా ఉంటే చాలు
- చిన్నారులతో మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా పిజ్కోవా
- 200 మంది అనాథ పిల్లలతో ఆనందాన్ని పంచుకున్న అందాలభామలు

మే 28, హైదరాబాద్: పెద్ద కలలు కనేందుకు భయపడవద్దని మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా పిజ్కోవా చెప్పారు. ఎలాంటి పరిస్థితుల నుంచి వచ్చామనేది ముఖ్యం కాదని.. సంకల్పం బలంగా ఉండాలని తెలిపారు. చిన్న గ్రామం నుంచి వచ్చిన తాను మిస్ వరల్డ్ అయ్యానని పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్ మాదాపూర్‌లోని ట్రైడెంట్ హోటల్‌లో.. రాష్ట్రవ్యాప్తంగా బాలసదన్‌లలోని 200 మంది అనాథ పిల్లలతో ఫార్చ్యూన్ హాస్పిటాలిటీ, ఇన్‌ఫ్రా నిర్వహించిన కార్యక్రమంలో పిల్లలను ఉద్దేశించి క్రిస్టినా

తరువాయి 2లో

### గ్రూప్-1 అభ్యర్థులకు

## అన్యాయం చేశారు...

- నియామక పత్రాలు ఇద్దామనుకునేలోపు కోర్టుల్లో కేసులు వేసి.. వారి నోటికాడ కూడు లాగేశారు.. వారిని నిలదీయండి
- సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానంలో సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు
- పదేళ్లు అధికారంలో ఉన్నవారు వారి కుటుంబ సభ్యుల ఉద్యోగాలకే ప్రాధాన్యమిచ్చారని వ్యాఖ్య

2లో



## 10 భారీ పారిశ్రామిక పార్కులు!

- రాష్ట్రంలో పీపీపీ విధానంలో అభివృద్ధికి తొలి ప్రతిపాదన
- ఏపీ ప్రైవేటు ఇండస్ట్రియల్ పార్కుల పాలసీ కింద ప్రయోజనాలు
- ఈఓఐ జారీ చేసిన ఏపీఐఐసీ

2లో



### హైకోర్టు సీజేగా

## జస్టిస్ ఎ.కె.సింగ్..

- త్రిపుర నుంచి బదిలీ
- ఆయన స్థానంలో జస్టిస్ ఎం.ఎస్. రామచంద్రరావు
- మద్రాస్ హైకోర్టుకు తెలంగాణ నుంచి జస్టిస్ టి.వినోద్‌కుమార్
- సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు



మే 28, దిల్లీ: తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ (ఎ.కె.సింగ్)ను నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం నిర్ణయించింది. ప్రస్తుతం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందిస్తున్న ఆయనను తెలంగాణకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు

తరువాయి 2లో

### అమరావతిని చూసి..

## దేవేంద్రుడే అసూయ పడాలి

- మహానాడులో ఏఐ సాంకేతికతతో ఎన్టీఆర్ సందేశం

మే 28: దేవేంద్రుడు అసూయపడేలా... మయుడు అబ్బురపడేలా ప్రజారాజధాని అమరావతి రూపుదిద్దుకోవాలని తెదేపా వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆకాంక్షిస్తూ ప్రసంగిస్తున్న వీడియో అభిమానులను అలరించింది. మహానాడు వేదికగా రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవిదేశాల్లోని తెలుగువారికి, కార్యకర్తలకు, నాయకులకు ఎన్టీఆర్ సందేశం ఇస్తున్నట్లు ఏఐ సాంకేతికతతో రూపొందించిన వీడియోను ప్రదర్శించారు. 5 నిమిషాల నిడివి గల వీడియోలో తెదేపా ఆరంభం, ప్రస్థానం, చంద్రబాబు

తరువాయి 2లో



## సమవుజ్జీల సై




- ఫైనల్లో తొలి అడుగు ఎవరిదో!
- క్వాలిఫయర్ 1లో నేడు పంజాబ్ × బెంగళూరు
- రాత్రి 7.30 నుంచి

మే 28: ఐపీఎల్‌లో ప్లేఆఫ్స్‌కు వేళైంది. గురువారం జరిగే తొలి క్వాలిఫయర్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని పంజాబ్ కింగ్స్ ఢీకొట్టనుంది. రెండు జట్లు మంచి ఫామ్‌లో ఉన్న నేపథ్యంలో హోరీహోరీ పోరు ఖాయమని అంచనా. లీగ్ దశలో పాయింట్ల పట్టికలో టాప్ 2లో నిలవడం ద్వారా ఈ జట్లు ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించిన సంగతి తెలిసిందే. ఆడిన 14 మ్యాచ్‌ల్లో పంజాబ్, బెంగళూరు తొమ్మిదేసి మ్యాచ్‌ల్లో నెగ్గాయి. మెరుగైన రన్‌రేట్ ఆధారంగా పంజాబ్ మొదటి స్థానంలో నిలిచింది. అన్‌క్యాప్డ్ ఇండియన్ ఆటగాళ్ల ప్రదర్శన పంజాబ్

తరువాయి 2లో



### రాజ్యసభకు

## కమల్‌హాసన్

- ఎంఎన్‌ఎం-డీఎంకే ప్రకటన

మే 26 : మక్కళ్ నీది మయ్యం (ఎంఎన్‌ఎం) పార్టీ అధ్యక్షుడు, ప్రముఖ నటుడు కమల్‌హాసన్ రాజ్యసభకు వెళ్లనున్నారు. గతేడాది లోక్‌సభ ఎన్నికల సమయంలో అధికార డీఎంకేతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఎంఎన్‌ఎంకు రాజ్యసభ సీటు కేటాయించగా అభ్యర్థిగా కమల్‌హాసన్ పేరు ఖరారైంది. ఈ విషయాన్ని ఎంఎన్‌ఎండీఎంకే వర్గాలు నిర్ధారించాయి. తమిళనాడుకు చెందిన అన్బుమణి రామదాస్,

తరువాయి 2లో

## నా బలం, బలగం మీరే

- తెదేపా కార్యకర్తలు, నాయకులతో చంద్రబాబు
- తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలబెట్టే శక్తి తెదేపాకే ఉంది
- కడప ఉక్కు పరిశ్రమ పనులు పది రోజుల్లో ప్రారంభం
- గండికోటలో 100 అడుగుల శ్రీకృష్ణదేవరాయల విగ్రహం
- మహానాడు వేదికగా ప్రకటించిన పార్టీ అధినేత

'నా బలం, బలగం తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులే'నని తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ప్రకటించారు. తెలుగు జాతిని ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలబెట్టే శక్తిసామర్థ్యాలు తెలుగుదేశం పార్టీకి మాత్రమే ఉన్నాయని చెప్పారు. 'తెలుగుదేశం పార్టీ హయాంలోనే అందరికీ రక్షణ ఉంటుంది. శాంతిభద్రతల నిర్వహణను కార్యకర్తలు, నేతలెవరూ చేతుల్లోకి తీసుకోవద్దు. తప్పు చేసిన వారికి ఈ రోజైనా, రేపైనా శిక్ష తప్పదు. నా తెదేపా కుటుంబసభ్యులు ఎప్పుడూ నేరాలు, ఘోరాలు చేయలేదు. ఆ క్రమశిక్షణ పాటించండి. ఎవరైనా తప్పు చేశారని తెలిస్తే చెప్పండి. అలాంటి ఎవర్నీ వదిలిపెట్టను. ఎవరైనా రెచ్చగొట్టినా రెచ్చిపోవద్దు' అని దిశానిర్దేశం చేశారు. తెదేపా జాతీయ అధ్యక్షుడిగా మరోమారు ఎన్నికైన అనంతరం

తరువాయి 2లో



# హైకోర్టు సీజేగా జస్టిస్ ఎ.కె.సింగ్...

(మొదటిపేజీ తరువాయి)

చేసింది. కొలీజియం ఈ నెల 26న నిర్వహించిన తొలి సమావేశంలోనే మొత్తం 34 మంది న్యాయమూర్తులపై నిర్ణయం తీసుకొంది. జస్టిస్ అపరేష్ కుమార్ మాతృ హైకోర్టు ఝార్ఖండ్. తెలంగాణ హైకోర్టు పూర్వ సీజే జస్టిస్ ఆలోక్ అరాధే ఈ ఏడాది జనవరిలో బాంబే హైకోర్టుకు బదిలీ కావడంతో ఆ స్థానాన్ని జస్టిస్ అపరేష్ కుమార్‌తో భర్తీ చేయనున్నారు. 1965 జులై 7న డాక్టర్ రామ్‌గోపాల్‌సింగ్, డాక్టర్ శ్రద్ధాసింగ్ దంపతుల కుమారుడు జస్టిస్ అపరేష్ కుమార్. ఆయన కుటుంబంలోని పలువురు న్యాయవ్యవస్థలో పనిచేసిన వారే. ఆయన తల్లి వైపు ముత్తాత జస్టిస్ బీపీ సిన్హా సుప్రీంకోర్టు 6వ ప్రధాన న్యాయమూర్తిగా... తాత శంభూప్రసాద్ సింగ్ పట్నా హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా... మామలు జస్టిస్ బిశ్వేశ్వర్‌ప్రసాద్ సింగ్ 200107 మధ్య, జస్టిస్ శివకీర్తిసింగ్ 201316 మధ్య సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా సేవలందించారు. జస్టిస్ అపరేష్ కుమార్ దిల్లీ యూనివర్సిటీ నుంచి బీఏ ఆనర్స్, ఎల్‌ఎల్‌బీ డిగ్రీ తీసుకున్నారు. 1990లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకొని 2000 వరకు పట్నా హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. 2001 నుంచి హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యేంత వరకూ ఝార్ఖండ్ హైకోర్టులో న్యాయవాద వృత్తిని కొనసాగించారు. రాజ్యాంగం, సివిల్, క్రిమినల్, సర్వీస్, ఆర్బిట్రేషన్, లేబర్ కేసుల్లో న్యాయవాదిగా విశేషానుభవం గడించారు. 2012 జనవరి 24న ఝార్ఖండ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2014 జనవరి 16న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2022 డిసెంబరు 20 నుంచి 2023 ఫిబ్రవరి 19 వరకు ఝార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించారు. 2023 ఏప్రిల్ 17న పదోన్నతిపై త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. ఇప్పుడు తెలంగాణ హైకోర్టు సీజేగా రానున్నారు.

*** జస్టిస్ రామచంద్రరావు తండ్రి, తాత కూడా న్యాయమూర్తులే**

ఝార్ఖండ్ హైకోర్టు సీజే జస్టిస్ ఎం.ఎస్.రామచంద్రరావును త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పంపాలని కొలీజియం సిఫార్సు చేసింది. 1966 ఆగస్టు 7న హైదరాబాద్‌లో జన్మించిన జస్టిస్ రామచంద్రరావు 1989లో ఉస్మానియా నుంచి ఎల్‌ఎల్‌బీ డిగ్రీ పొందారు. అదే సంవత్సరం న్యాయవాదిగా పేరు నమోదు చేసుకున్నారు. 1991లో యూకేలోని కేంబ్రిడ్జి యూనివర్సిటీ నుంచి ఎల్‌ఎల్‌ఎం పట్టా అందుకున్నారు. 2012 జూన్ 29న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2013 డిసెంబరు 4న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2021 ఆగస్టు 31న తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2021 అక్టోబరు 12న పంజాబ్‌హరియాణా హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. అక్కడి నుంచి పదోన్నతిపై 2023 మే 30న హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. తర్వాత బదిలీపై 2024 సెప్టెంబరు 25న ఝార్ఖండ్ సీజేగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పుడు త్రిపుర సీజేగా బదిలీ చేస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. జస్టిస్ రామచంద్రరావు తండ్రి జస్టిస్ ఎం.ఎస్.జగన్నాథరావు 19972000 మధ్యలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా, లా కమిషన్ ఛైర్మన్‌గా సేవలందించారు. తాత జస్టిస్ ఎం.ఎస్. రామచంద్రరావు 1960 నుంచి 1961 వరకు ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు.

# అమరావతిని చూసి.. దేవేంద్రుడే అసూయ పడాలి

(మొదటిపేజీ తరువాయి)

పాలనాదక్షత, యువనేతగా లోకేశ్ సాధిస్తున్న విజయాలు, అమరావతి, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణం, తెదేపా ప్రభుత్వాల్లో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు.. నేడు చంద్రబాబు నేతృత్వంలో సాగుతున్న సుపరిపాలన, వికసిత భారత్, స్వర్ణాంధ్ర విజన్2047 గురించి ఎన్టీఆర్ వివరించారు. 'ట్యాంక్‌బండ్ నిర్మాణంతో హైదరాబాద్ సికింద్రాబాద్‌లకు నేను సాంస్కృతిక వారధి కడితే, సైబరాబాద్ అనే గొప్ప నగరాన్ని నిర్మించి తెలుగు నేలకు ఆధునిక ప్రపంచాన్ని.. సాంకేతిక వారధిని చంద్రబాబు అందించారు. రూ.లక్షల జీతాన్ని ఏనాడైనా కలగన్నామా? దాన్ని సుసాధ్యం చేసింది తెదేపా ప్రభుత్వమే' అని ఎన్టీఆర్ పేర్కొన్నారు. 'యువత అభ్యున్నతికి ఆనాడు నేను కలలు కన్నాను. ఈనాడు యువగళానికి ప్రాధాన్యమిస్తూ యువశక్తికి పదునుపెడుతూ నా కలల్ని లోకేశ్ నెరవేరుస్తున్నారు. అందుకే గగనసీమ నుంచి అయ్యారే.. భళా మనవడా.. భళా.. అని మురిసిపోతున్నాను' అని అభినందించారు. 'చంద్రబాబు రూపొందించిన పీ4 ప్రణాళిక మహాద్భుతం' అని ప్రశంసించారు.

# నా బలం, బలగం మీరే

(మొదటిపేజీ తరువాయి)

కార్యకర్తలు, నేతలను ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. 'మరో రెండేళ్లకు జాతీయ అధ్యక్షుడిగా ఎంపిక చేసిన అందరికీ ధన్యవాదాలు. భగవంతుడిచ్చిన శక్తిని ఉపయోగించుకుని పార్టీని సమర్థంగా నడిపించా. మీరంతా నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా' అని హామీ ఇచ్చారు. 'కడప మహానాడు ఎంతో ప్రత్యేకం. గతంలో ఎన్నడూ లేని విధంగా జరిగింది. నేతలు, కార్యకర్తల్లో పట్టుదల కనిపించింది. అర్థవంతమైన చర్చలు జరిగాయి. ఆరు శాసనాలు రూపొందించుకున్నాం. రాబోయే 40 ఏళ్లకు ప్రణాళిక తయారు చేసుకున్నాం' అని చెప్పారు. పేదల ఇళ్లకు వెళ్లి కప్పు కాఫీ తాగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని వివరించాలని.. సిలిండర్, గ్యాస్ మనమే ఇచ్చామని చెప్పే బాధ్యత తీసుకోవాలని సూచించారు.

**ఇతర రాష్ట్రాల్లోని ప్రాజెక్టులు మనకెందుకు?**

రక్షణ రంగంలోని ప్రాజెక్టులను రాయలసీమలో ఏర్పాటు చేయాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కోరామన్నారు. 'రాష్ట్రంలో ఐదు ప్రాంతాలను ప్రతిపాదించాం. నాగాయలంక దొనకొండ, అనంతపురం ప్రాంతం, ఓర్వకల్లులో డ్రోన్ సిటీ.. డిఫెన్స్‌కు అవసరమైన డ్రోన్లు తయారు చేసుకోవచ్చు. విశాఖను నావల్ హబ్‌గా తయారు చేసి రక్షణ రంగ పరిశ్రమలు పెట్టాలని కోరాం. ఇవన్నీ వస్తే మన యువతకు ఉద్యోగాలొస్తాయి. స్టార్టప్‌లు వస్తాయి. లేపాక్షి ఓర్వకల్లు హబ్‌గా ఎలక్ట్రానిక్ సిటీ ఏర్పాటు చేస్తాం' అని వివరించారు. 'విమాన తయారీ సంస్థల ఏర్పాటుకు అనంతపురం జిల్లా లేపాక్షి ప్రాంతం అనువైందని రక్షణ మంత్రికి చెప్పాను. బెంగళూరు నుంచి హెచ్‌ఏఎల్ మార్చాలని నేను కోరానని కర్ణాటకలో కొందరు అంటున్నారు. నేనెప్పుడూ అలాంటి పని చేయను. ఇతర రాష్ట్రాల్లోని ప్రాజెక్టులు అడగాలని.. చెడ్డపేరు తెచ్చుకోవాలని తెదేపాకు లేదు' అని చంద్రబాబు స్పష్టం చేశారు.

# 10 భారీ పారిశ్రామిక పార్కులు!

అమరావతి: రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో 10 భారీ పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పారిశ్రామికవేత్తల నుంచి డిమాండ్ ఉన్న ప్రాంతంలో ఏపీఐఐసీ వద్ద అందుబాటులో ఉన్న భూముల్లో వాటిని ప్రతిపాదించింది. విశాఖచెన్నై (వీసీ), హైదరాబాద్ బెంగళూరు (హెచ్‌బీ) పారిశ్రామిక కారిడార్లకు సమీపంలో కొన్ని పార్కులను ప్రతిపాదించింది. ఇందులో భాగంగా కల్పించే మౌలిక సదుపాయాలను వినియోగించుకునేలా అనకాపల్లి, కర్నూలు జిల్లాల్లో కొన్ని పార్కులను అభివృద్ధి చేసేందుకు నిర్ణయించింది. గుత్తేదారుల ఎంపికకు ఇప్పటికే ఆసక్తి వ్యక్తీకరణ(ఈఓఐ) ప్రకటన జారీ చేసింది. మొత్తం 4,012.46 ఎకరాలను పార్కుల కోసం ప్రతిపాదించింది. ఆసక్తి ఉన్న సంస్థలు జూన్ 6లోగా బిడ్‌లు దాఖలు చేసుకోవాలని గడువు నిర్దేశించింది.

**గుత్తేదారులకూ ప్రయోజనం కల్పించేలా..**

- గుత్తేదారు సంస్థల నుంచి వచ్చే స్పందన మేరకు.. పార్కు అభివృద్ధి చేయడం ద్వారా వచ్చే ప్రయోజనంలో పెట్టుబడి పెట్టినవారికి, ఏపీఐఐసీ ఎంత ఇవ్వాలనేది ప్రభుత్వం నిర్ణయిస్తుంది.
- ఏపీ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్కుల పాలసీ నిబంధనలకు అనుగుణంగా డెవలపర్లకు ప్రోత్సాహకాల చెల్లింపు ఉంటుంది.
- ఒప్పందంలో భాగంగా ప్లగ్ అండ్ ప్లే విధానంలో పరిశ్రమల ఏర్పాటుకు వీలుగా భూముల అభివృద్ధి, గోదాములు, స్కిల్, శిక్షణ కేంద్రాల వంటివి గుత్తేదారు సంస్థ కల్పించాలి.
- మన రాష్ట్రంలో ఉన్న పోర్టులు, విమానాశ్రయాలు, రైల్వే నెట్‌వర్క్‌లను అనుసంధానించడం. పొరుగు రాష్ట్రాల సరిహద్దుల్లో ఏర్పాటు చేసే పార్కులకు అక్కడి నెట్‌వర్క్‌ను వినియోగించుకునేలా ప్రభుత్వం ప్రతిపాదించింది. నగరి దగ్గర ప్రతిపాదించిన పార్కు కోసం తమిళనాడులోని తిరుత్తణి రైల్వే స్టేషన్‌తో పాటు, చెన్నై పోర్టును వినియోగించుకోవాలన్నది ఆలోచన.
- ప్రతిపాదించిన 10 పార్కుల్లో.. ఒకటి రెండు మినహా మిగిలిన వాటికి రైలు, రోడ్డు, పోర్టులకు అనుసంధానంగా ఉన్న ప్రాంతాలను ఎంపిక చేసింది.
- బిడ్ దక్కించుకున్న గుత్తేదారు సంస్థ పార్కు అభివృద్ధికి మాస్టర్ ప్లాన్, డీపీఆర్‌ను ఏపీఐఐసీతో సంప్రదించి రూపొందించాలి. అవసరమైన నిధుల సర్దుబాటుకు ఉన్న అవకాశాలను వివరించాలి.
- ప్రాజెక్టుకు మార్కెటింగ్ ప్రచారాన్ని కల్పించాలి.
- పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నిర్వహణ కల్పించాలి.
- ప్రాజెక్టును వినియోగించుకునే వారి నుంచి వసూలు చేయాల్సిన ఫీజులు, ఛార్జీలు, భూములు కేటాయించినందుకు చెల్లించాల్సిన మొత్తాన్ని వసూలు చేసే బాధ్యత వారిపైనే ఉంటుంది.

# గ్రూప్-1 అభ్యర్థులకు అన్యాయం చేశారు



(మొదటిపేజీ తరువాయి)

పదేళ్లు అధికారంలో ఉన్నవారు ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయకుండా వారి కుటుంబ సభ్యుల ఉద్యోగాలకే ప్రాధాన్యమిచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఎంపీగా ఓడిపోయిన ఆరు నెలలకే ఎమ్మెల్సీ ఉద్యోగం ఇచ్చారని, గ్రూప్ 1, 2, డీఎస్సీ నోటిఫికేషన్లు వేయకుండా కాలయాపన చేశారని విమర్శించారు. తాము అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలను ఇచ్చామని, ప్రైవేటు, కార్పొరేటు సంస్థల్లో లక్షమందికి ఉద్యోగాలు లభించాయని తెలిపారు. కిందటి సంవత్సరం ఎస్సీ గురుకుల విద్యాలయాల్లో చదివి ప్రఖ్యాత విద్యాసంస్థల్లో ఇంజినీరింగ్, మెడికల్ తదితర విభాగాల్లో సీట్లు పొందిన విద్యార్థులకు బుధవారం హైదరాబాద్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో ముఖ్యమంత్రి ప్రతిభా పురస్కారాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ''అప్పటి ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు ప్రకటించండని నిరుద్యోగులు ఆందోళన చేస్తే వివిధ స్కీముల ద్వారా రుణాలిస్తాం. తీసుకోండంటూ సలహా ఇచ్చారు. డిగ్రీలు, పీజీలు పూర్తి చేసిన వారు చెప్పులు కుట్టాలా? చేపలు పట్టాలా? ఎస్టీ యువకులను పందులను పెంచండంటూ సలహాలిచ్చారు. గ్రూప్ 1కు ఎంపికైన వారికి నియామక పత్రాలు ఇద్దామనుకునేలోపు నోటికాడ కూడు లాగేసినట్టు కోర్టుల్లో కేసులు వేయించారు. వారిని నిలదీయండి. వరుసగా ఉద్యోగాల నోటిఫికేషన్లను విడుదల చేస్తే అభ్యర్థులు పరీక్షలు రాస్తారు. ఉద్యోగాలు రానివారు ప్రత్యామ్నాయాలను ఎంచుకుంటారు. నోటిఫికేషన్లతో మభ్యపెడితే వారి సమయం వృథా అవుతుంది.. వయస్సు పెరుగుతుంది.. సమయం వృథా కాకుండా ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్లు చేపట్టాం'' అని సీఎం వివరించారు.

**ఆకర్షణలవైపు మళ్లొద్దు...పదేళ్లు కష్టపడండి**

''జీవితంలో మీరు తొలిమెట్టు ఎక్కుతున్నారు. చదువుకోకుండా పక్కదారి పట్టించే ప్రలోభాలుంటాయి. వాటికి లోనుకాకుండా కష్టపడి కెరీర్‌లో రాణించండి. పదేళ్లు గట్టిగా నిలబడితే చాలు. ఇంజినీర్లు, డాక్టర్లు, ఐపీఎస్‌లు, ఐఏఎస్‌లు, ఐఎఫ్‌ఎస్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ముఖ్యమంత్రులవుతారు. ఆకర్షణల్లో పడితే అంతే.. జీవితాంతం మీరు, మీ తల్లిదండ్రులు బాధపడతారు. కష్టపడండి.. మీలో అపారమైన ప్రతిభ, ఆత్మవిశ్వాసాలున్నాయి'' అని సీఎం అన్నారు. ఎస్సీలు, బీసీలు, మైనార్టీలకు వేర్వేరు గురుకులాలకు బదులుగా... ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో కూడిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలలను అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. ''సమీకృత గురుకుల పాఠశాలల పేరుతో రూ.25 వేల కోట్లు వృథా చేస్తున్నారంటూ ఓ రాజకీయ పార్టీకి చెందిన పత్రిక విమర్శలు చేసింది. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు వారు సంక్షేమాన్ని చిన్నచూపు చూశారు. ఇప్పుడు మేము సంక్షేమాన్ని మరో స్థాయికి తీసుకెళ్తున్నాం'' అని సీఎం రేవంత్ వివరించారు.

# సమవుజ్జీల సై

(మొదటిపేజీ తరువాయి)

విజయాల్లో కీలకమైతే.. సూపర్‌స్టార్లు బెంగళూరును బలమైన స్థితిలో నిలిపారు. తొలి క్వాలిఫయర్‌లో విజేత నేరుగా ఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. ఓడిన జట్టు ఫైనల్లో చోటు కోసం ఎలిమినేటర్‌లో గెలిచిన జట్టుతో తలపడాల్సివుంటుంది. ఉత్సాహంగా ఆర్సీబీ: టోర్నీ ఆరంభం నుంచి విశేషంగా రాణిస్తోన్న ఆర్సీబీ.. బయటి మ్యాచ్‌లన్నింటిలోనూ గెలిచింది. ఆఖరి మ్యాచ్‌లో లఖ్‌నవూపై కొండంత లక్ష్యాన్ని ఛేదించి రెట్టించిన ఉత్సాహంతో పోరుకు సిద్ధమైంది. అన్ని విభాగాల్లోనూ మెరుగ్గా కనిపిస్తోంది. విరాట్ కోహ్లి సూపర్ ఫామ్ ఆ జట్టుకు పెద్ద సానుకూలాంశం. అతడు అలవోకగా అర్ధశతకాలు సాధిస్తున్నాడు. పవర్‌ప్లేల్లో మరో ఓపెనర్ సాల్ట్ విధ్వంసం సృష్టిస్తున్నాడు. మిడిల్ ఆర్డర్‌లో జితేశ్ శర్మ చెలరేగుతుండడం బెంగళూరు సంతోషాన్నిస్తోంది. గత మ్యాచ్‌లో అతడు విరుచుకుపడ్డ తీరు పంజాబ్‌కు హెచ్చరికే. టోర్నీ ఆఖరి దశకు వచ్చేసరికి గాయాలు ఆర్సీబీని కలవరపరిచాయి. కానీ ఇప్పుడు కాస్త మెరుగే.. ఆ జట్టు కీలక ఫాస్ట్‌బౌలర్, విజయాల్లో కీలక పాత్ర పోషించిన జోష్ హేజిల్‌వుడ్ పూర్తి ఫిట్‌నెస్ సాధించాడు. అతడు ఎప్పటిలాగే విజృంభించాలని ఆర్సీబీ ఆశిస్తోంది. గత మ్యాచ్‌లో నువాన్ తుషార సూపర్‌గా బౌలింగ్ చేశాడు. కానీ హేజిల్‌వుడ్ కోసం అతణ్ని పక్కన పెట్టక తప్పకపోవచ్చు. తొడకండరాల గాయంతో బాధపడుతోన్న టిమ్ డేవిడ్ అందుబాటులో ఉండే అవకాశం లేదు. హేజిల్‌వుడ్.. భువనేశ్వర్, యశ్ దయాళ్, షెపర్డ్‌లతో పేస్ బాధ్యతలు పంచుకుంటారు. కృనాల్, సుయశ్ స్పిన్ భారం మోస్తారు. లీగ్ దశలో ఈ వేదికలో పంజాబ్‌పై గెలవడం బెంగళూరు విశ్వాసాన్ని పెంచే విషయమే.

# కలలు పెద్దవని కంగారొద్దు!

(మొదటిపేజీ తరువాయి)

పిజ్కోవా మాట్లాడారు. అందరికీ విద్య అందుబాటులో ఉండాలన్నది తన అభిమతమన్నారు. టాంజానియాలో పిల్లలకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తెచ్చేందుకు పాఠశాలను నిర్మించినట్లు వివరించారు. విద్యకు సంబంధించిన వివిధ ప్రాజెక్టులను కొనసాగిస్తున్నట్లు తెలిపారు.మిస్ ఇండియా నందినీ గుప్తా మాట్లాడుతూ.. తాను చిన్న గ్రామంలో రైతు కుటుంబం నుంచి వచ్చానని.. పంట పొలాల్లో పెరిగానన్నారు. మిస్‌వరల్డ్ కుటుంబం పిల్లలకు అండగా ఉంటుందన్నారు. టీచర్లు చెప్పే వాటిని అనుసరిస్తూ విశ్వసనీయ సంస్థలతో ముందుకు సాగాలని పిల్లలకు మిస్‌వరల్డ్ సంస్థ ఛైర్‌పర్సన్ జూలియా మోర్లే సూచించారు. జీవితంలో ఎత్తుపల్లాలు సహజమని.. ఓటమికి నిరాశ చెందకుండా ముందుకు సాగాలని మిస్ కెనడా ఎమ్మా మోరిసన్ పేర్కొన్నారు. మిస్ నైజీరియా జోయ్ మోజిసోలో రైమీ మాట్లాడుతూ.. చిన్నప్పుడే తన తల్లిదండ్రులు చనిపోయారని.. అలాగని తాను జీవితంలో కుంగిపోయి అక్కడే ఆగిపోలేదని.. ఈ స్థాయి వరకు రాగలిగానన్నారు. కార్యక్రమంలో ఫార్చ్యూన్ హాస్పిటాలిటీ, ఇన్‌ఫ్రా ఛైర్మన్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విక్టోరియా హోం నూతన భవన నిర్మాణానికి రూ.1.85 కోట్లను ఫార్చ్యూన్ సంస్థ కె.సి.పుల్లయ్య ఫౌండేషన్‌కు విరాళంగా అందించింది. చిన్నారులకు బహుమతులను అందజేశారు.

# హైకోర్టు సీజేగా జస్టిస్ ఎ.కె.సింగ్

(మొదటిపేజీ తరువాయి)

చేసింది. కొలీజియం ఈ నెల 26న నిర్వహించిన తొలి సమావేశంలోనే మొత్తం 34 మంది న్యాయమూర్తులపై నిర్ణయం తీసుకొంది. జస్టిస్ అపరేష్ కుమార్ మాతృ హైకోర్టు ఝార్ఖండ్. తెలంగాణ హైకోర్టు పూర్వ సీజే జస్టిస్ ఆలోక్ అరాధే ఈ ఏడాది జనవరిలో బాంబే హైకోర్టుకు బదిలీ కావడంతో ఆ స్థానాన్ని జస్టిస్ అపరేష్ కుమార్‌తో భర్తీ చేయనున్నారు. 1965 జులై 7న డాక్టర్ రామ్‌గోపాల్‌సింగ్, డాక్టర్ శ్రద్ధాసింగ్ దంపతుల కుమారుడు జస్టిస్ అపరేష్ కుమార్. ఆయన కుటుంబంలోని పలువురు న్యాయవ్యవస్థలో పనిచేసిన వారే. ఆయన తల్లి వైపు ముత్తాత జస్టిస్ బీపీ సిన్హా సుప్రీంకోర్టు 6వ ప్రధాన న్యాయమూర్తిగా... తాత శంభూప్రసాద్ సింగ్ పట్నా హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా... మామలు జస్టిస్ బిశ్వేశ్వర్‌ప్రసాద్ సింగ్ 2001 07 మధ్య, జస్టిస్ శివకీర్తిసింగ్ 201316 మధ్య సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా సేవలందించారు. జస్టిస్ అపరేష్ కుమార్ దిల్లీ యూనివర్సిటీ నుంచి బీఏ ఆనర్స్, ఎల్‌ఎల్‌బీ డిగ్రీ తీసుకున్నారు. 1990లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకొని 2000 వరకు పట్నా హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. 2001 నుంచి హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యేంత వరకూ ఝార్ఖండ్ హైకోర్టులో న్యాయవాద వృత్తిని కొనసాగించారు. రాజ్యాంగం, సివిల్, క్రిమినల్, సర్వీస్, ఆర్బిట్రేషన్, లేబర్ కేసుల్లో న్యాయవాదిగా విశేషానుభవం గడించారు. 2012 జనవరి 24న ఝార్ఖండ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2014 జనవరి 16న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2022 డిసెంబరు 20 నుంచి 2023 ఫిబ్రవరి 19 వరకు ఝార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించారు. 2023 ఏప్రిల్ 17న పదోన్నతిపై త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. ఇప్పుడు తెలంగాణ హైకోర్టు సీజేగా రానున్నారు.

**జస్టిస్ రామచంద్రరావు తండ్రి, తాత కూడా న్యాయమూర్తులే**

ఝార్ఖండ్ హైకోర్టు సీజే జస్టిస్ ఎం.ఎస్.రామచంద్రరావును త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పంపాలని కొలీజియం సిఫార్సు చేసింది. 1966 ఆగస్టు 7న హైదరాబాద్‌లో జన్మించిన జస్టిస్ రామచంద్రరావు 1989లో ఉస్మానియా నుంచి ఎల్‌ఎల్‌బీ డిగ్రీ పొందారు. అదే సంవత్సరం న్యాయవాదిగా పేరు నమోదు చేసుకున్నారు. 1991లో యూకేలోని కేంబ్రిడ్జి యూనివర్సిటీ నుంచి ఎల్‌ఎల్‌ఎం పట్టా అందుకున్నారు. 2012 జూన్ 29న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2013 డిసెంబరు 4న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2021 ఆగస్టు 31న తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2021 అక్టోబరు 12న పంజాబ్‌హరియాణా హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. అక్కడి నుంచి పదోన్నతిపై 2023 మే 30న హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు.

# రాష్ట్రంలో 'నైరుతి' విస్తరణ

**అత్యంత చురుగ్గా కదులుతున్న రుతుపవనాలు**



విశాఖపట్నం: నైరుతి రుతుపవనాలు బుధవారం నాటికి రాష్ట్రమంతటా విస్తరించాయి. ఈ సారి పది రోజులు ముందుగానే ఈ నెల 26న రాయలసీమ మీదుగా రాష్ట్రంలోకి ప్రవేశించిన 'నైరుతి' అంతే వేగంగా మూడు రోజుల్లోనే అన్ని జిల్లాలకూ విస్తరించింది. బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం.. రుతుపవనాలు వేగంగా ముందుకు కదిలేందుకు దోహదం చేసిందని వాతావరణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వాయవ్య బంగాళాఖాతంలో ఒడిశా తీరానికి సమీపంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. ఇది ఉత్తర దిశగా కదులుతూ గురువారం నాటికి వాయుగుండంగా బలపడుతుందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) అంచనా వేస్తోంది. దీని ప్రభావంతో రాబోయే రెండో రోజులు కోస్తాంధ్రలో భారీ వర్షాలతోపాటు ఈదురుగాలులు వీచే అవకాశముందని తెలిపింది. గురువారం అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో, శుక్రవారం అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో భారీ వర్షాలు, మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో ఈ నెల 31 వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం అధికారులు సూచించారు. విశాఖలో అలలు ముందుకు దూసుకురావడంతో ఆ తీవ్రతకు పలు చోట్ల తీరం కోతకు గురైంది.

# భవిష్యత్ క్రికెట్ ధృవతారలు వీరే..












* **వేసవి క్రికెట్ శిక్షణ శిబిరానికి విశేష స్పందన**
* **కోచింగ్ క్యాంప్‌లో 285 మంది క్రీడాకారులనమోదు**
* **విడతలవారీగా శిక్షణ ఇస్తున్న కోచ్‌లు**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: టాలెంట్ ఏ ఒక్కరికి సొంతం కాదు.. ఒకపక్క ఐపీఎల్ జోష్ .. మరోపక్క వేసవి సెలవులు.. సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్న క్రీడా ప్రాంగణాలు క్రీడాకారులతో సందడిగా మారిపోయాయి. రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా యువజన మరియు క్రీడల విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి క్రికెట్ శిక్షణ శిబిరానికి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటికే ఈ శిక్షణ శిబిరంలో 285 మంది క్రీడాకారులు శిక్షణ కోసం తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఇంకా అనేక మంది క్రికెట్ క్రీడాకారులు వేసవి శిక్షణ శిబిరం పట్ల ఆసక్తి కనపరుస్తున్నారు. అధిక సంఖ్యలో క్రీడాకారులు నమోదు కావడంతో ప్రతిరోజు విడతలవారీగా క్రీడాకారలకు శిక్షణ ఇస్తున్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తూ వారిలో ఉన్న నైపుణ్యాన్ని పదును పెట్టిస్తూ.. వారిని మంచి క్రికెటర్లుగా తయారు చేసేందుకు కోచ్‌లు తీవ్రంగా శ్రమిస్తున్నారు. క్రికెట్ కోచ్ పంతంగి సాయి నిరంజన్ మాట్లాడుతూ శిక్షణ శిబిరానికి వచ్చే క్రీడాకారులు ఐపీఎల్‌లో ఆడుతున్న క్రీడాకారులను ఆదర్శంగా తీసుకుని శిక్షణ పొందుతున్నారన్నారు. చిన్న వయస్సులోనే ఐపీఎల్‌లో సంచలంగా మారిన ...... లా తాము కూడా క్రీడల్లో మెలకువలు సాధించి ప్రపంచ స్థాయి క్రికెట్‌లో స్థానందక్కించుకుని తమ సత్తా చాటి భారతదేశ కీర్తిపతాకను ఎగురవేయాలని ఆకాంక్షిస్తున్నట్లుగా చెప్పారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం శిక్షణను ఇస్తున్నామన్నారు. దీనిలో భాగంగా మొదటి బ్యాచ్ ఉదయం 05:30 గంటలను 07:30 వరకు, 2వ బ్యాచ్ ఉదయం 07:00 నుండి 09:00 గంటల వరకు, సాయంత్రం 3వ బ్యాచ్ 05:30 నుండి 07:30 వరకు, 4వ బ్యాచ్ 07:00 గంటల నుండి 09:00 గంటల వరకు శిక్షణ కొనసాగుతోందన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశాల మేరకు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి పరంధామ రెడ్డి పర్యవేక్షణలో భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బుడగం మహేష్, వైస్ ప్రెసిడెంట్ . డాక్టర్ బి.ఎస్ .రావు నేతృత్వంలో శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని కోచ్ పంతంగి సాయి నిరంజన్ అన్నారు. ఈ శిక్షణలో ఉదయం, సాయంత్రం శిక్షణ పొందే క్రీడాకారులు అందరికీ క్రికెట్ డ్రిల్స్, నెట్ ప్రాక్టీస్, ఫీల్డింగ్, బ్యాటింగ్, బౌలింగ్ నైపుణ్యతలపై శిక్షణ ఇవ్వడంతోపాటు వారం చివరలో ప్రాక్టీస్ మ్యాచ్‌లు నిర్వహిస్తున్నామన్నారు. క్రీడాకారులు సైతం తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారని, ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనేందుకు వచ్చే క్రీడాకారుల తల్లిదండ్రులు స్వయంగా శిక్షణను వీక్షించి హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రికెట్ శిక్షణా శిబిరంలో శిక్షకులుగా పి. సాయి నిరంజన్, సహాయక శిక్షకులుగా బి. ప్రసాద్, ఏ. శ్రీనివాస్ ,నరేందర్ వ్యవహరిస్తున్నారు.

* **ఎన్నడూ లేనివిధంగా సమ్మర్ కోచింగ్ క్యాంపులలో భారీగా రిజిస్ట్రేషన్లు**

నేను గత 11 సంవత్సరాలుగా క్రీడాకారులకు క్రికెట్ శిక్షణ ఇస్తూ ఎంతోమంది క్రీడాకారులు దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి వారిని జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి ఆడే విధంగా శిక్షణ ఇస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంప్ ఇది రెండవసారి నేను క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్నాను.

* **క్రికెట్ అంటే నాకు ఇష్టం : పంతంగి సాయి నిరంజన్, క్రికెట్ కోచ్, భద్రాద్రి కొత్తగూడెం**

టీవీలో ఐపీఎల్ మ్యాచ్‌లు చూసిన తర్వాత ఎలాగైనా క్రికెటర్ కావాలని, అందుకోసం మెళకువలు నేర్చుకోవాలని అనిపించింది. ప్రగతి మైదాన్ సమ్మర్ క్యాంప్ క్రికెట్ కోచింగ్ లో భాగంగా నేను ప్రతిరోజు శిక్షణకు వచ్చే ఇక్కడ క్రికెట్ ని నేర్చుకుంటున్నాను.

* **పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని అవగతమైంది : కీర్తి**

క్రికెట్ ఆడాలని పట్టుదలతో నేను ప్రతిరోజు సమ్మర్ కోచింగ్ క్యాంప్ ఉదయం ,సాయంత్రం వేళలో వచ్చి క్రికెట్ నేర్చుకుంటున్నాను. ఇక్కడ శిక్షకులు కొత్త కొత్త మెళకువలు నేర్పిస్తున్నారు.

* **క్రికెట్‌తో ఉజ్వల భవిష్యత్తు : కార్తికేయ**

నాకు క్రికెట్లో ఉజ్వల భవిష్యత్ ఉంది అని అర్థమైంది. ఈ క్యాంపులో బ్యాటింగ్, బౌలింగ్, ఇలా చెప్పుకుంటూ పోతే ఆల్ రౌండర్ శిక్షణ ఇస్తున్నారు. సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంపులో ఇచ్చే శిక్షణతో ఐపీఎల్ తరహా మ్యాచ్‌లు ఆడేందుకు సిద్ధం కావచ్చు.

## వైభవంగా అయ్యప్ప స్వామి దేవాలయం 2వ వార్షికోత్సవ వేడుకలు



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు భక్తులపై తప్పక ఉంటాయని బీఆర్ఎస్ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు.బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఏడవ డివిజన్ శ్రీనివాస్ నగర్ లో గల అయ్యప్ప స్వామి దేవాలయం 2వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొని హరిహర సుతుడు అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ్ గురు స్వామి, బ్రహ్మ శ్రీ రాజన్ నంబూద్రి గురు స్వామి, నాగార్జున ఆచార్యులు (లాలూ స్వామి) ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గండిమైసమ్మ మియాపూర్ , బహదూర్ పల్లి కొంపల్లి రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు. అదేవిధంగా మల్లం పేట్ రోడ్డు విస్తరణ పనుల్లో అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభాల మార్పు వంటి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని, తద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించవచ్చన్నారు. అదే విధంగా మున్సిపాలిటీ పరిధిలోని అన్నీ వార్డులలో మిగిలిపోయిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి దుండిగల్ మున్సిపాలిటీని ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా అభివృద్ధి పరచాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, ట్రాఫిక్ ఏసిపి గిరి ప్రసాద్, ఎమ్మార్వో మతిన్, ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప ఉత్సవాల్లో పాల్గొన్న రాష్ట్ర సర్పంచుల ఫోరం కార్యదర్శి బీర్ల శంకర్



రాజాపేట, ప్రజా స్ఫూర్తి : రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో జరుగుతున్న బీరప్ప బ్రహ్మోత్సవాలలో మంగళవారం సాయంత్రం రాష్ట్ర సర్పంచుల ఫోరం కార్యదర్శి బీర్లశంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రత్యేకశాలువలతో సత్కరించి కృతజ్ఞతలు చెప్పిన నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దిడిగ రమేష్, సుధాకర్, కర్ణాకర్,గ్రామ పెద్దలు పలువురు పాల్గొన్నారు.



## పూర్తి స్థాయి ఈఓ లేకపోవడం వల్ల అధికారులు ఇష్టం వచ్చినట్టు దోపిడీ

* **యాదగిరిగుట్ట బీజేపీ పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్**

యాదగిరిగుట్ట, ప్రజా స్ఫూర్తి : యాదగిరిగుట్ట దేవస్థానం గోదాం నుండి 10 సంచుల చింతపండు సుమారు 350 కిలోల చింతపండు దొంగతనం చేస్తూ పట్టుబడ్డ సురక్ష ఉద్యోగులు ఈ విషయం మీద దేవస్థానం డిఈఓకి బిజెపి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట బీజేపీ పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ పూర్తి స్థాయి ఈఓ లేకపోవడం వల్ల అధికారులు ఇష్టం వచ్చినట్టు దోపిడీ కి తెరతీస్తూ న్నారు వీరి వెనక ఉన్నతాధికారుల హస్తం ఉంది ఎందుకంటే ఆ అర్ధరాత్రి ఆ యొక్క గోదాం, ప్రసాద తయారీ కేంద్రాల తలుపు ల తాళాలు ఎలా తీసి ఉన్నాయి దొంగతనానికి ఉపయోగించినటువంటి కారు ఆ రాత్రి పైకి ఎలా వచ్చింది? ఎవరి రెఫరెన్స్ మీద కొండపైకి కారు అనుమతించారు ఈ యొక్క దొంగతనానికి సహకరించినటువంటి అధికారుల పైన చర్యలు తీసుకోవాలి చింతపండుకే రక్షణ లేనప్పుడు మరియు స్వామివారి యొక్క బంగారానికి రక్షణ ఉన్నదా ?? ఎన్ని రోజుల నుండి ఈ యొక్క దొంగతనం జరుగుతుంది అని ప్రశ్నించారు దొంగతనం చేసినటువంటి వ్యక్తులకు ఫోన్ కాల్ లిస్ట్ బయట పెట్టాలి ఆ యొక్క గోదాంలో సీసీ కెమెరాలు లేకపోవడం ఉన్న కెమెరాలు బంద్ చేయడం అనేది వీళ్ల యొక్క అవినీతికి సాక్ష్యం ఇంత పెద్ద దేవస్థానంలో పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలు లేవు 500 కెమెరాలు దేవస్థానానికి అప్రూవల్ అయినా కూడా ఎందుకు వాటిని బిగించడం చేస్తలేరు దానికి అడ్డుపడుతున్న ఆలయం అధికారి ఎవరో చెప్పాలి ఇందుకేనా కొండపైకి రాత్రిపూట భక్తులను అనుమతించకుండా ఉన్నది భక్తులు రానీయకుండా ఈ దోపిడీలు చేస్తున్నారా అని ప్రశ్నించారు యొక్క విచారణ పారదర్శకంగా జరగకపోతే బిజెపి ఆధ్వర్యంలో ఈవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమం లో బిజెపి మాజీ మండల అధ్యక్షులు సత్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ చంద్రమౌళి,మందోజు నరేష్,బుచ్చిబాబు, ఆలేటి కర్ణ నల్ల వాసుదేవరెడి, శివ,సురేష్ , నరేష్, దేవ, సాయి, అజయ్, ప్రవీణ్ , శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## రాజపేటలో ఘనంగా తిరంగా యాత్ర

రాజాపేట , ప్రజా స్ఫూర్తి : భారత సైనికుల పోరాటాన్ని కీర్తిస్తూ వీర సైనికులకు నివాళులర్పిస్తూ రాజపేట మండల కేంద్రంలో బుధవారం రాత్రి తిరంగా యాత్ర ఘనంగా సాగింది. యాత్ర ప్రముఖ మేకల రమేష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజాపేట లోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి, రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్ బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ లు జాతీయ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బిజెపి జిల్లా మహిళా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రధాన వీధుల గుండా జాతీయ జెండాలు పట్టుకొని ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, పద్మశాలి కులస్తులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, వర్తక వ్యాపారులు, అన్ని పార్టీల నాయకులు, దేశ అభిమానులు, యువకులు, గ్రామీణ వైద్యులు, మహిళలు స్వచ్ఛంద కార్యకర్తలు, వివిధ ఆలయాల నిర్వాహకులు అర్చకులు వివిధ పార్టీల అనుబంధ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ప్రాణాలర్పించిన వీర సైనికులను ప్రాణ త్యాగాన్ని కొనియాడుతూ పోరాటం చేసిన భారత సైనికులకు జేజేలు పలుకుతూ జాతీయ ఐక్యతను చాటి చెబుతూ నినాదాలు చేశారు. దేశభక్తి పాటలతో కార్యక్రమం ముందుకు సాగింది. ఉత్సాహంగా సాగిన ఈ కార్యక్రమం సుభాష్ చంద్రబోస్ మహాత్మా గాంధీ అంబేద్కర్ నెహ్రూ ఇందిరాగాంధీ విగ్రహాల కూడల మీదుగా కొనసాగింది.

## ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ సతీమణి ప్రసవం

* **పండంటి మగబిడ్డకు జననం**
* **అభినందనలు తెలిపిన పలువురు మంత్రులు**





ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సతీమణి శ్రద్ధ జితేష్ వి.పాటిల్ ప్రభుత్వాస్పత్రిలో పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం గర్భవతిగా ఉన్న కలెక్టర్ భార్య శ్రద్ధ పాల్వంచ వైద్యవిధానపరిషత్ ఆస్పత్రిలో వైద్యసేవలు పొందుతూ వచ్చారు. బుధవారం గైనకాలజిస్టు డాక్టర్ సరళ, డాక్టర్ అనూష పర్యవేక్షణలో పాల్వంచ ఆస్పత్రిలో మగబిడ్డకు జన్మనివ్వగా తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రిలో తన భార్య కాన్పు జరగడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. మొదటి నుంచి ప్రభుత్వాస్పత్రి వైద్యుల పర్యవేక్షణలోనే తన భార్య ఉన్నారని, ఎంతో శ్రద్ధతో వైద్యులు ఈ డెలివరీ చేశారన్నారు. డీఎంహెచ్‌వో భాస్కర్, డీసీహెచ్ఎస్ రవిబాబు నాయక్, ఇతర వైద్య సిబ్బంది సహకారం మరిచిపోలేనిదన్నారు. ప్రభుత్వాస్పత్రిలో లభిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న వైద్యంపై నమ్మకంతోనే ఇక్కడ వైద్య చికిత్సలు పొందినట్లు వివరించారు. ప్రజల్లోనూ ఇదే నమ్మకాన్ని కలిగించాలనే ఉద్దేశ్యంతో తన భార్యకు ప్రభుత్వాస్పత్రిలోనే వైద్య పరీక్షలు చేయించడం, ఇక్కడే ప్రసవం చేయించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సిబ్బంది సుజాత, తదితరులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

## చల్లూరు బీరప్ప పండుగలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



రాజాపేట ,ప్రజా స్ఫూర్తి : రాజాపేట మండలం చల్లూరు గ్రామం లోని బీరప్ప స్వామి కామావతి దేవి, చౌడలమ్మ తల్లి పండగ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బుధవారం పాల్గొన్నారు. బీర్ల ఐలయ్యతోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అందెం సంజీవరెడ్డి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షులు నెమిల మహేందర్ గౌడ్ ఇతర నాయకులు చల్లూరు గ్రామానికి వచ్చారు. ఈ సందర్భంగా గొల్ల కురుమ కుల పెద్దలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పార్టీ జిల్లా మండల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు సందర్భంగా బీర్లకు ఘన స్వాగతం పలుకు సన్మానం చేశారు.

# ఖాళీ అంగన్‌వాడీ పోస్టులను భర్తీ చేస్తాం

* **యుద్ధప్రాతిపదికన అంగన్‌వాడీ భవన నిర్మాణాలు పూర్తి చేయాలి**
* **ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి సీతక్క**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని, అంగన్‌వాడీ సెంటర్లలో త్వరలోనే ఫిజియోథెరపీ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, నీటి సరఫరా,స్త్రీ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. అదేవిధంగా యుద్ధ ప్రాతిపదికన కొత్త అంగన్‌వాడీ భవన నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బుధవారం కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడారు. దేశ భవిష్యత్తు పిల్లల చేతుల్లో.. పిల్లల భవిష్యత్తు ఉపాధ్యాయులు చేతుల్లో ఉందని అన్నారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనాలను గుర్తించి అంగన్వాడి కేంద్రాలను అందులోకి మార్చాలని సూచించారు. అంగన్వాడి అధికారులు చిల్లర రాజకీయాలు చేస్తే సహించేది లేదని, అధికారులను క్షేత్రస్థాయిలో పర్యటించి ఏదైనా సమస్య ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో కాంట్రాక్టర్లు నాణ్యతలేని ఆహారాన్ని సరఫరా చేస్తే వెంటనే తిరస్కరించాలని, పిల్లల్లో పౌష్టికాహార లోపం లేకుండా నాణ్యమైన ఆహారం మాత్రమే అందించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల అలనా పాలన చూసుకోవడం కోసం క్రష్ కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. వయోవృద్ధుల సంక్షేమానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, ఆస్తులు తీసుకొని తల్లిదండ్రులను చూడని పిల్లలపై కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. వేసవి సెలవులు అనంతరం అంగన్వాడీ కేంద్రాలను ప్రారంభించి సెల్ఫీ విత్ అంగన్వాడీ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వయోవృద్ధులకు టేక్ కేర్ సెంటర్లు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి పిల్లల అభివృద్ధితో పాటు దేశ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఎవరైనా తప్పుడు సమాచారంతో వార్తలు రాస్తే కేసులు పెడతామని సున్నితంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, రాందాస్ నాయక్, జారె ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## విద్యార్థులు కృషి, పట్టుదలతో విద్యలో రాణించాలి

* **బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : విద్యార్థులు కృషి, పట్టుదలతో విద్యలో రాణించి ఉత్తమ పౌరులుగా ఎదుగాలని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. బుధవారం జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్ కు చెందిన శ్రీ సాయి విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు స్కూల్ కరస్పాండెంట్ ఆంజనేయులు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో సత్తాచాటిన విద్యార్థిని, విద్యార్థులు అమూల్య (588), తనుష్ చవాన్ (578), వైష్ణవి (554), సదాఫ్ ఫాతిమా (548), సాయి ప్రీతి (543), మాణికేశ్వరీ (542), లక్ష్మణ్ (535), స్వాతి పూజారి (533), జశ్వంత్ (531) లను ఎమ్మెల్యే అభినందించారు. రానున్న రోజుల్లో ఉత్తమ విద్యార్థులుగా ఎదిగి ఉన్నత భవిష్యత్తును రూపొందించుకోవాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం



జిన్నారం,ప్రజాస్ఫూర్తి 28: నేడు దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీ 33/11కేవి సబ్ స్టేషన్ లో మరమత్తుల కారణంగా బొంతపల్లి, దోమడుగు ఇండస్ట్రియల్ ఫీడర్ల పై ఉన్న పరిశ్రమలు, అన్నారం ప్రకృతి నివాస్, నల్లవల్లి ,సోలక్ పల్లి,,శివనగర్ సబ్ స్టేషన్ లో మరమత్తుల కారణంగా ఆయా గ్రామాలకు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు విద్యుత్ అనంతరం వుంటుందని గుమ్మడిదల ఏ.డి.ఈ దుర్గా ప్రసాద్ వెల్లడించారు. ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.ఆయనతో పాటు బొంతపల్లి జిన్నారం ఏ.ఈ లు రవీందర్,వెంకటేశ్వర్లు ఉన్నారు.



## సమాచార హక్కు చట్టం పైన ప్రజలలో అవగాహన కల్పించాలి

* **హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్ ఫౌండర్ అయ్యప్ప**

శేర్లింగంపల్లి : ప్రజాస్ఫూర్తి : సైబర్ నేరాలు,మానవ హక్కులు సమాచార హక్కు చట్టం పైన ప్రజలలో అవగాహన కల్పించడం ఎంతగానో అవసరమని హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్ ఫౌండర్ అయ్యప్ప అన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్కరూ ప్రజలలో అవగాహన కల్పించడం కోసం కృషి చేయాలని తెలిపారు. ప్రతి జిల్లా మండల స్థాయిలో ఇలాంటి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. మల్కాజ్ గిరి లోని సైనిక్ పూరి శ్రీ సాయి నగర్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా లీగల్ సెమినార్ లో ఆయనతోపాటు తెలంగాణ స్టేట్ మహిళ చైర్మన్ నాగమణి, తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ మోమిన్ భాష తెలంగాణ స్టేట్ చైర్మన్ నారాయణ రెడ్డి, తెలంగాణ స్టేట్ మహిళ ఇంచార్జ్ ఆశ తెలంగాణ స్టేట్ డైరెక్టర్ ఉదయ శంకర్ తెలంగాణ స్టేట్ చీఫ్ చైర్మన్ నరేష్ మమ్మద్ యూసుఫ్, జ్యోతి, సంగీత జోసెఫ్, మల్లిక తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈ ఏడాదికి గాను సేవారత్న నేషనల్ అవార్డు 2025 రాయి నాగమణి కి హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా తెలంగాణ స్టేట్ చైర్మన్ అవార్డు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డును నాకు అందజేసినందుకు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.చక్రవర్తి కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆ ఎయిర్‌పోర్టులో చివరి విమానాన్ని కూడా ధ్వంసం చేశాం



యెమెన్‌లోని హూతీల రెబల్స్ ఆధీనంలోని సనా ఎయిర్ పోర్టుపై ఇజ్రాయెల్ ఫైటర్ జెట్లు విరుచుకుపడ్డాయి. అక్కడ ఉన్న విమానాలను ధ్వంసం చేసినట్లు ఇజ్రయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ ప్రకటించారు. మంగళవారం హూతీ రెబల్స్ ఇజ్రాయెల్‌లోని లక్ష్యాలపై రెండు క్షిపణులతో దాడులు చేశారు. దీంతో టెల్ అవీవ్ ప్రతీకార దాడులు చేపట్టింది. ''మా ఎయిర్ ఫోర్స్ జెట్లు సనా ఎయిర్ పోర్టులోని హూతీ ఉగ్రవాదులే లక్ష్యంగా దాడులు చేశాయి. వారికి ఉన్న చివరి విమానాన్ని కూడా ధ్వంసం చేశాయి. ఇది వారికి స్పష్టమైన సందేశంతోపాటు.. మా పాలసీ ఏమాత్రం మారలేదన్న విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఇజ్రాయెల్‌పై ఎవరైతే దాడులు చేస్తారో వారు భారీ మూల్యం చెల్లించాల్సిందే'' అని పేర్కొన్నారు. మరోవైపు హూతీ రెబల్స్ ఆధ్వర్యంలో మీడియా సంస్థలు కూడా సనా విమానాశ్రయంపై దాడులను ధ్రువీకరించాయి. ఈ ఏడాది మే నెలలో హూతీ రెబల్స్ ప్రయోగించిన క్షిపణులు బెన్ గురియన్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో పడ్డాయి. దీంతో నాడు కొన్ని విమాన సర్వీసులు రద్దయ్యాయి. యెమెన్‌లోని హూతీ రెబల్స్ పాలస్తీనాలోని హమాస్‌కు మద్దతుగా ఇజ్రాయెల్‌పై దాడులు చేపట్టిన విషయం తెలిసిందే. దీనికి తోడు ఈ బృందం ఎర్ర సముద్రంలో నౌకలను లక్ష్యంగా చేసుకోవడంతో.. అమెరికా సంకీర్ణ దళాలు కూడా యెమెన్‌ను లక్ష్యంగా చేసుకొన్నాయి. గత నెల చివర్లో ఆఫ్రికా నుంచి వచ్చిన అక్రమ వలసదారులతో నిండిన యెమెన్ కారాగారంపై అమెరికా జరిపిన దాడిలో 68 మంది మరణించారని, మరో 47 మంది గాయపడ్డారని హూతీ తిరుగుబాటుదారులు వెల్లడించారు. హూతీ తిరుగుబాటుదారుల ప్రాబల్యమున్న సాదా గవర్నరేటులో ఈ దాడి జరిగింది. ఈ కారాగారంలో బందీలంతా ఇథియోపియా తదితర ఆఫ్రికా దేశాల నుంచి సౌదీ అరేబియాకు అక్రమంగా వలసవెళ్తూ పట్టుబడిన వారు.

## విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే పట్టుదలతో ముందుకెళ్ళాలి

* **బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే పట్టుదలతో ముందుకెళ్ళాలని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఎస్సెస్సీ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన"నార్త్ సిటీ స్కూల్ విద్యార్థులు బుధవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఇటీవల విడుదలైన ఎస్ఎస్సి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులు అనుష్క నూనె (586), వివేక్ (571), జాన్సీ (567), కుంకుమ్ (558) ఝాన్సీ (557), గణేష్ (557), అర్చన (553), మనిత్ (552) లకు ఎమ్మెల్యే ఉన్నత ఆశయాలతో విద్యను అభ్యసించి విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును రూపొందించుకోవాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అనుకున్న సమయానికే రైతుభరోసా నిధులు జమ చేస్తాం

**: మంత్రి తుమ్మల**



హైదరాబాద్: రైతులకు మంచి రోజులు వస్తున్నాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. చిన్న రాష్ట్రం, కొత్త రాష్ట్రమైన తెలంగాణ ఆర్థిక సమస్యల్లో చిక్కుకుందని చెప్పారు. వాటిని అధిగమించి సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీ చేశారన్నారు. గతేడాది మొదటి పంట కాలంలోనే రైతుల ఖాతాల్లో రూ.33 వేల కోట్లు వేశారన్నారు. దేశంలోనే అత్యధిక ధాన్యం సేకరించిన రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. అనుకున్న సమయానికే రైతుభరోసా నిధులు వేస్తామని హామీ ఇచ్చారు. అతి త్వరలోనే నల్గొండ జిల్లాలో పామాయిల్ పరిశ్రమ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ నేతలతో మీనాక్షి నటరాజన్ సమీక్ష



హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ నేతలతో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ సమావేశమయ్యారు. హైదర్‌గూడలోని క్యాంపు కార్యాలయంలో పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో ఆమె సమీక్ష నిర్వహిస్తున్నారు. ఇవాళ ఆదిలాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, నిజామాబాద్, జహీరాబాద్, మెదక్, మల్కాజిగిరి లోక్‌సభ స్థానాల నేతలతో ఆమె సమావేశం ఏర్పాటు చేశారు. తొలుత ఆదిలాబాద్ లోక్‌సభ స్థానాల నేతలతో సమీక్షించారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, పోటీ చేసిన అభ్యర్థులతో మీనాక్షి నటరాజన్ విడివిడిగా సమావేశం కానున్నారు.

## తెలంగాణ హైకోర్టు సీజేగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ పేరు సిఫార్సు

హైదరాబాద్: తెలంగాణ హైకోర్టు సీజేగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ పేరును సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. ప్రస్తుతం ఆయన త్రిపుర హైకోర్టు సీజేగా ఉన్నారు. మరోవైపు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.వినోద్‌కుమార్‌ను మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది.



## సూర్యాపేటలో శిశు విక్రయాల కలకలం.. 10 మంది చిన్నారుల స్వాధీనం




సూర్యాపేట నేరవిభాగం: సూర్యాపేట జిల్లా కేంద్రంగా అక్రమంగా శిశువులను దత్తత తీసుకొని విక్రయిస్తున్న అంతరాష్ట్ర ముఠాను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ముఠాలోని మొత్తం 13 మంది నిందితులను అరెస్ట్ చేసి, 10 మంది చిన్నారులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా మూడేళ్లుగా తెలంగాణ వ్యాప్తంగా 28 మంది పిల్లలను అక్రమంగా రవాణా చేసినట్లు గుర్తించారు. కేసు వివరాలను సూర్యాపేట ఎస్పీ నరసింహ జిల్లా పోలీసు కార్యాలయంలో మీడియాకు వెల్లడించారు. మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల నుంచి శిశువులను తక్కువ ధరకు కొనుగోలు చేసి.. ఇక్కడికి తీసుకొచ్చి రూ.5 లక్షల నుంచి 10 లక్షల వరకు విక్రయిస్తున్నారు. సూర్యాపేట విద్యానగర్‌కు చెందిన నక్క యాదగిరి (ఏ1), ఉమారాణి (ఏ2) దంపతులు కోడిగుడ్ల వ్యాపారం చేసుకుంటూ సంతానం లేని తల్లిదండ్రుల వివరాలను సేకరించి శిశు విక్రయ ముఠా నుంచి అక్రమంగా దత్తత తీసుకొని విక్రయించే వారు. ఇలా మొత్తం 28 మంది చిన్నారులను విక్రయించినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఇప్పటి వరకు ఉమ్మడి నల్గొండ జిల్లాలో విక్రయించిన 10 మంది చిన్నారులను (ఏడుగురు మగ, ముగ్గురు ఆడ శిశువులు) గుర్తించి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ చిన్నారులంతా మూడేళ్లలోపు వారే.

**వెలుగు చూసింది ఇలా..**

పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు అక్రమంగా శిశువును దత్తత తీసుకున్న టేకుమట్లకు చెందిన అంజయ్య, నాగయ్యను బుధవారం ఉదయం అదుపులోకి తీసుకొని విచారించడంతో ఈ ముఠా గుట్టు రట్టైంది వీరిచ్చిన సమాచారం ఆధారంగా సూర్యాపేటకు చెందిన కోడిగుడ్ల వ్యాపారులు నక్క యాదగిరి, ఉమారాణి దంపతులను అదుపులోకి తీసుకున్నారు. ఈ బృందం సభ్యులంతా మరో అక్రమ రవాణా విషయమై చర్చించేందుకు సూర్యాపేట హైటెక్ బస్టాండులో ఉన్నట్లు పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు. అప్రమత్తమైన పోలీసులు వెంటనే హైటెక్ బస్టాండుకు చేరుకొని మిగిలిన వారందరినీ అరెస్టు చేశారు. అరెస్టైన వారిలో విజయవాడకు చెందిన కోరె నాగేంద్రకుమార్ (ఎ3), రమా లక్ష్మి (ఏ4), పిల్ల పావణి (ఏ5), గరికముక్కు విజయలక్ష్మి (ఏ6), అముదాలపల్లి సత్యమణి (ఏ7), అచ్చంపేటకు చెందిన ముడావత్ రాజు (సి8), హైదరాబాద్ ఉప్పల్‌కు చెందిన ఐత శోభారాణి (ఏ9), రాజస్థాన్ రాష్ట్రం ఉదయ్‌పూర్ జిల్లా సలుంబార్ గ్రామానికి చెందిన ఖాన్ షహీనా (ఏ10), హైదరాబాద్ తిరుమలగిరికి చెందిన ఎం.డి షహానా (ఏ11), అచ్చంపేటకు చెందిన సబావత్ శ్రీనివాస్ (ఏ12), హైదరాబాద్ హైటెక్ సిటీ ప్రాంతానికి చెందిన ఏర్పుల సునీత (ఏ13) ఉన్నారు. వీరిలో గరికముక్కు విజయలక్ష్మిపై గతంలో ఇదే తరహాలో మునగాల, జనగాం, ఏలూరు వన్ టౌన్, మంగళగిరి రాణాల్లో, ముదావత్ రాజు, ఐత శోభారాణిపై హైదరాబాద్‌లోని మేడిపల్లి, ముంబయి సీఐడీ రాణాల్లో, ఖాన్ షహీనా, ఎం.డి. షహానాపై ముంబయిలో శిశు విక్రయ కేసులు నమోదైనట్టు విచారణలో తేలిందని ఎస్పీ వివరించారు. ఈ కేసులో మిగిలిన నిందితులను అరెస్టు చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# బాసర ఆర్జీయూకేటీలో ప్రవేశాలకు నోటిఫికేషన్ వచ్చేసింది

తెలంగాణలోని రాజీవ్ గాంధీ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లలో 202526 విద్యా సంవత్సరానికి ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. వర్సిటీ ఉపకులపతి గోవర్ధన్ ఈ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. మే 31 నుంచి జూన్ 21వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. జులై 4న ప్రొవిజినల్ ఎంపిక జాబితాను ప్రకటించి.. జులై 7న తొలి దశ కౌన్సెలింగ్ చేపట్టనున్నట్లు తెలిపారు. ఆర్జీయూకేటీలో ప్రవేశాలకు సంబంధించిన అప్‌డేట్స్‌ను తమ అధికారిక వెబ్‌సైట్ https://www.rgukt.ac.in/ ద్వారా తెలుసుకోవచ్చని సూచించారు. పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన గ్రామీణ పేద విద్యార్థులు ఆర్జీయూకేటీ బాసర (1500 సీట్లు), మహబూబ్‌నగర్ (180 సీట్లు) సెంటర్లలో ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చు. గ్రామీణ పేద విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించడమే లక్ష్యంగా ఆర్జీయూకేటీలను 2008లో ప్రారంభించినట్లు వీసీ గోవర్ధన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ ప్రొఫెసర్ మురళీ దర్శన్, కన్వీనర్ డాక్టర్ చంద్రశేఖర్, కో కన్వీనర్ డాక్టర్ దేవరాజు, అసోసియేట్ డీన్ డాక్టర్ విఠల్, మంతపురి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

* ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో రెగ్యులర్ విద్యార్థులు సాధించిన మార్కుల ఆధారంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను అనుసరించి రెసిడెన్షియల్ ఇంటిగ్రేటెడ్ బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు సీట్లను భర్తీ చేస్తారు. ఆర్జీయూకేటీ గవర్నింగ్ కౌన్సిల్ ఆమోదించిన ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో విద్యార్థులకు ఒక్కో సబ్జెక్టుకు 4 మార్కుల చొప్పున కలుపుతారు.




* ఒకవేళ ఇద్దరు విద్యార్థుల స్కోర్ సమానంగా ఉంటే ఏడు అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. తొలుత గణితంలో, తర్వాత సైన్స్, ఆంగ్లం, సాంఘికశాస్త్రం, ఫస్ట్ లాంగ్వేజ్‌లో సాధించిన గ్రేడ్‌ను పరిశీలించి సీట్లు కేటాయిస్తారు. అవీ సమానంగా ఉంటే పుట్టిన తేదీ ఆధారంగా ఎక్కువ వయసున్న వారికి ప్రాధాన్యం ఇస్తారు. అది కూడా సమానంగా ఉంటే హాల్‌టికెట్ ర్యాండమ్ నంబరు విధానాన్ని పరిగణనలోకి తీసుకుంటారు.

**దరఖాస్తు ఎలా?**

* స్టెప్ 1: తొలుత ఆన్‌లైన్ దరఖాస్తు ఫారమ్ నింపాలి. ఆ తర్వాత అన్ని వివరాలతో దరఖాస్తు సబ్‌మిట్ చేశాక అప్లికేషన్ ఐడీ వస్తుంది.
* స్టెప్ 2: దరఖాస్తు ఫీజు చెల్లించాలి.
* స్టెప్ 3: అప్లికేషన్‌ను ప్రింట్ తీసుకోవాలి.
* స్టెప్ 4: పీహెచ్/సీఏపీ/ఎన్‌సీసీ/స్పోర్ట్స్ కోటా అభ్యర్థులైతే తమ ఆన్‌లైన్ దరఖాస్తు ఫారంను పోస్టు ద్వారా పంపించాల్సి ఉంటుంది.
* దరఖాస్తు రుసుం: ఓసీ/బీసీ అభ్యర్థులకు రూ.500; ఎస్సీ/ఎస్టీలకు రూ.450; ఇతర రాష్ట్రాల అభ్యర్థులకైతే రూ.1500
* భర్తీకాని గ్లోబల్ కేటగిరీ సీట్ల కోసం తెలంగాణ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే రూ.1500 చొప్పున దరఖాస్తు రుసుం చెల్లించాలి.
* ఎన్నారై/ఇంటర్నేషనల్ అభ్యర్థులైతే 100 డాలర్లు చొప్పున చెల్లించాల్సి ఉంటుంది.
* దరఖాస్తు రుసుం టీఎస్ ఆన్‌లైన్ సర్వీస్ సెంటర్లలో చెల్లించాలి. ఒకటికంటే ఎక్కువ దరఖాస్తులు ఎవరైనా చేస్తే.. లేటెస్ట్‌గా చేసిన వాటినే పరిగణిస్తారు.
* దరఖాస్తుతో పాటు సంబంధిత సర్టిఫికెట్లను జూన్ 25లోగా స్పీడ్‌పోస్టు/రిజిస్టర్ పోస్టు ద్వారా (ది కన్వీనర్, యూజీ అడ్మిషన్స్ 2025 26, ఆర్జీయూకేటీ బాసర, నిర్మల్ జిల్లా, తెలంగాణ 504107) పంపాలి.

## జీడిమెట్లలో మావోయిస్టుల పేరుతో లేఖ.. నిందితుల అరెస్ట్

షాపూర్‌నగర్: జీడిమెట్ల పోలీసు స్టేషన్ పరిధిలో మావోయిస్టుల లేఖ కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల 21న మావోయిస్టుల పేరుతో నిందితులు లేఖ రాశారు. వారిని కూన రాఘవేందర్‌గౌడ్ ఇంట్లో అద్దెకు ఉంటున్న రాజు, అతడి స్నేహితుడిగా గుర్తించారు. నిందితుల వద్ద నాటుబాంబులు, 3 సెల్‌ఫోన్లు, 2 బెదిరింపు లేఖలను స్వాధీనం చేసుకున్నారు. నాటుబాంబులను వారు విజయనగరంలో కొనుగోలు చేసినట్లు తెలిసింది.

**అసలేం జరిగిందంటే..**

మేడ్చల్ జిల్లాలోని షాపూర్‌నగర్‌లో మావోయిస్టు పేరుతో బెదిరింపు లేఖ కలకలం సృష్టించింది. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సోదరుడి కుటుంబాన్ని లేఖలో లక్ష్యంగా చేసుకున్నారు. రూ.50 లక్షలు ఇవ్వకపోతే కూన రవీందర్‌గౌడ్ కుమారుడు కూన రాఘవేందర్ గౌడ్‌ను చంపుతామని అందులో పేర్కొన్నారు.




రెండు ఇళ్లను బాంబులతో పేల్చేస్తామని హెచ్చరించారు. గుర్తు తెలియని వ్యక్తి ఇంటి ముందు వస్తువులు ధ్వంసం చేసి అక్కడ లేఖను ఉంచారు. కారుపై ఎరుపు రంగు టవల్‌లో లేఖ పెట్టి వెళ్లిపోయారు. ఘటన ఈ నెల 21న జరిగినట్లు రాఘవేందర్‌గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాల్లో ఓ వ్యక్తి మాస్క్ ధరించి వచ్చినట్లు గుర్తించారు. తాజాగా నిందితులను గుర్తించి అరెస్టు చేశారు.

## ఉద్యోగాల భర్తీని అడ్డుకుంటున్న వారిని ప్రజలు నిలదీయాలి

**: సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్: అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో ఏర్పాటు చేసిన గురుకుల అవార్డుల కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీలను పాలకులుగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ''చాలా మంది మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదు.. చదువు మాత్రమే. ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువుతోనే సాధ్యమవుతుంది. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉంది. కోఠిలోని మహిళా కళాశాలకు వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నాం. కార్పొరేట్ విద్యాసంస్థలతో పోటీ పడేలా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. ఒక విద్యార్థి చదువు, ఆరోగ్యం బాగుండాలంటే



పరిసరాలు, మౌలిక వసతులు కూడా బాగుండాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీల పిల్లలకు చదువులు వద్దు.. కులవృత్తులు మాత్రమే చేసుకోవాలని గత పాలకులు భావించారు. దళితులు, బీసీలు.. గొర్రెలు, బర్రెలు, చేపలు పెంచుకుంటూ ఉండాలన్నట్టుగా మాజీ సీఎం వ్యవహరించారు. తెలంగాణ వస్తే.. ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత ఆశలపై నీళ్లు చల్లారు. మాజీ సీఎం తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు గానీ, రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరోచోట పదవులు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లోనే 55వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది. ఇంకా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత సంఖ్య లక్షల్లో ఉంది. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉంది. ఉద్యోగాల భర్తీ త్వరగా జరగకుండా కొందరు కుట్రలు చేస్తున్నారు. అడ్డుకుంటున్న వారిని ప్రజలు నిలదీయాలి. నోటికాడికి వచ్చిన ముద్ద లాక్కున్నట్టుగా కేసులు వేస్తున్నారు. ఆర్నెల్లు కూడా విరామం లేకుండా వాళ్ల ఉద్యోగాలు భర్తీ చేసుకుంటున్నారు. విద్యార్థులకు మాత్రం సంవత్సరాల తరబడి ఉద్యోగాలు దక్కకుండా చేస్తున్నారు'' అని సీఎం విమర్శించారు.

## బస్తర్‌లో భారీగా తగ్గిన నక్సల్స్ : కేంద్ర ప్రభుత్వం

కేంద్ర ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లాలో నక్సల్ ప్రభావం భారీగా తగ్గినట్టు పేర్కొంది. దేశంలో నక్సల్ కార్యకలాపాలను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం సాధించిన పెద్ద విజయంగా ఇది పరిగణించబడుతోంది. గత 18 నెలల్లో.. నక్సలిజం నిర్మూలన కోసం కేంద్ర, రాష్ట్ర భద్రతా దళాలు కలిసి ఆపరేషన్ కగార్ ను చేపట్టాయి. మావోయిస్టులను ఏరిపారేయడమే లక్ష్యంగా సాగిన ఈ ఆపరేషన్లో భారీగా నక్సల్స్ హతం అయ్యారు. వందల సంఖ్యలో నక్సల్స్ పోలీసుల ముందు లొంగిపోయారు. ఈ సందర్భంగా బస్తర్ ఐజీ పి. సుందర్‌రాజ్ మాట్లాడుతూ.. సీపీఐ మావోయిస్ట్ సంస్థపై భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్ల ఫలితంగా బస్తర్‌తో పాటు భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో



నక్సల్ కార్యకలాపాలు గణనీయంగా తగ్గాయని చెప్పారు. బస్తర్ డివిజన్‌లోని నాలుగు జిల్లాలు బీజాపూర్, సుక్మా, నారాయణపూర్, కాంకెర్లు వామపక్ష తీవ్రవాదం చాలా ఎక్కువగా ఉన్న జిల్లాలుగా గుర్తించామని అన్నారు. అలాగే, బస్తర్, ధమతారి, రాజ్‌నంద్‌గావ్‌తో సహా ఛత్తీస్‌గఢ్‌లోని ఆరు జిల్లాల్లో నక్సల్ కార్యకలాపాలు మళ్లీ పెరగకుండా ప్రత్యేకంగా పర్యవేక్షణ చేస్తున్నామని ఐజీ తెలిపారు. దేశవ్యాప్తంగా, కేవలం 18 జిల్లాలు మాత్రమే నక్సల్ ప్రభావిత జిల్లాలుగా ఉన్నాయని. 28 జిల్లాలు "మాక్సిమమ్ ట్రస్ట్ డిస్ట్రిక్ట్స్" జాబితాలో ఉన్నాయని ప్రకటించారు. "మాక్సిమమ్ ట్రస్ట్ డిస్ట్రిక్ట్" అంటే ఆ జిల్లాలో నక్సల్ కార్యకలాపాలు చాలా వరకు తగ్గాయని అర్థం.

## అనుకున్న సమయానికే రైతుభరోసా నిధులు జమ చేస్తాం : మంత్రి తుమ్మల



హైదరాబాద్: రైతులకు మంచి రోజులు వస్తున్నాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. చిన్న రాష్ట్రం, కొత్త రాష్ట్రమైన తెలంగాణ ఆర్థిక సమస్యల్లో చిక్కుకుందని చెప్పారు. వాటిని అధిగమించి సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీ చేశారన్నారు. గతేడాది మొదటి పంట కాలంలోనే రైతుల ఖాతాల్లో రూ.33 వేల కోట్లు వేశారన్నారు. దేశంలోనే అత్యధిక ధాన్యం సేకరించిన రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. అనుకున్న సమయానికే రైతుభరోసా నిధులు వేస్తామని హామీ ఇచ్చారు. అతి త్వరలోనే నల్గొండ జిల్లాలో పామాయిల్ పరిశ్రమ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు.

## రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు జూన్ 2న మంజూరీ పత్రాలు

**: డిప్యూటీ సీఎం భట్టి**

నిజామాబాద్ : యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు రాష్ట్ర అవతరణ దినోత్సవమైన జూన్ 2న మంజూరీ పత్రాలు (ప్రొసీడింగ్స్) అందజేయడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లతో బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజీవ్ యువ వికాసం పథకంపై సమీక్ష



జరిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కేటగిరీలను కలుపుకుని రాజీవ్ యువ వికాసం పథకానికి 1623764 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎంపిక చేసిన లబ్ధిదారులకు జూన్ 02 వ తేదీ నుండి మంజూరీ పత్రాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. జూన్ మాసంలో రూ. 50 వేలు, రూ. లక్ష లోపు సబ్సిడీ రుణ కేటగిరీలలోని సుమారు 85 వేల మంది లబ్ధిదారులకు మొదటగా మంజూరీలు తెలుపడం జరుగుతుందని అన్నారు. అన్ని జిల్లాలలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా మంజూరీ ప్రత్రాల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లకు సూచించారు. మంజూరీలు తెలుపబడిన లబ్ధిదారులకు జూన్ 10 నుండి 15వ తేదీ వరకు యూనిట్ల స్థాపన, నిర్వహణ, మార్కెటింగ్, తదితర అంశాలపై శిక్షణ ఉంటుందని తెలిపారు. జూన్ 16 నుండి 20 వ తేదీ వరకు సబ్సిడీ మొత్తాలను విడుదల చేస్తారని, 21 నుండి 30 వ తేదీ వరకు యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు.

## బంగాళాఖాతంలో బలపడిన అల్పపీడనం..

విశాఖపట్నం: బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడిందని వాతావరణ శాఖ తెలిపింది. ఏపీలో పూర్తిగా నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడింది. ఇది ఉత్తర దిశగా కదులుతూ రాబోయే 24 గంటల్లో వాయుగుండంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. దీని ప్రభావంతో రానున్న మూడు రోజుల్లో ఉత్తర కోస్తాలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**తెలంగాణలో..**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. ఈ నెల 26న మహబూబ్‌నగర్‌లోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. ఇవి ఆదిలాబాద్ వరకు విస్తరించాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

# ఇరాన్‌లో ముగ్గురు భారత యువకులు కిడ్నాప్..



ఇరాన్‌కు వెళ్లిన ముగ్గురు భారత యువకులు అదృశ్యమయినట్లు అక్కడి భారత దౌత్య కార్యాలయం పేర్కొంది. తప్పిపోయిన భారత పౌరుల ఆచూకీ కనుగొనాలని టెహ్రాన్‌లోని అధికారులను కోరింది. తప్పిపోయిన వారిని పంజాబ్‌కు చెందిన సంప్రీత్, అమృత్‌పాల్, జస్పాల్‌గా పేర్కొంది. ఇటీవల మరో ఇద్దరు యువకులతో ఇరాన్‌కు వెళ్లిన తన కుమారుడు కొద్ది రోజులుగా తమకు అందుబాటులోకి రావట్లేదని.. వారి సమాచారం తెలియట్లేదని హుస్న్‌ప్రీత్ తల్లి పంజాబ్ ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడంతో ఈ అంశం వెలుగులోకి వచ్చింది. ఏజెంట్ల సహాయంతో వారు ఢిల్లీ మీదుగా డంకీ రూట్‌లో ఉద్యోగాల కోసం ఆస్ట్రేలియాకు బయల్దేరారని..వారిని తీసుకువెళ్లిన ఏజెంట్లు తాత్కాలికంగా బస చేద్దామని నమ్మించి మే 11వ తేదీన వారిని ఇరాన్ తీసుకెళ్లి అక్కడ కిడ్నాప్ చేశారని ఆమె ఆరోపించారు. విడుదల చేయాలంటే డబ్బు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని అధికారులకు తెలియజేశారు. వారిని తాళ్లతో కట్టేసి ఉన్న ఫొటోలు తమకు పంపారని, ఒంటిపై గాయాలు కూడా ఉన్నాయని వాపోయారు. వీలయినంత త్వరగా తమ వారిని విడిపించాలని యువకుల కుటుంబాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. దీంతో పంజాబ్ ప్రభుత్వం ఈ విషయాన్ని ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం దృష్టికి తీసుకువెళ్లింది. దీంతో రాయబార కార్యాలయం ఈ విషయంలో ఇరాన్ అధికారుల సహాయం కోరింది. అదృశ్యమైన భారతీయులను తక్షణమే గుర్తించాలని, వారి భద్రతను నిర్ధరించాలని అభ్యర్థించింది.

# 14 పంటలకు MSP పెంపు.. బద్వేల్‌నెల్లూరు 4లేన్ రోడ్డు అభివృద్ధికి కేంద్రం ఆమోదం

దిల్లీ: కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఖరీఫ్ సీజన్‌లో వరి సహా 14 పంటలకు మద్దతు ధర పెంపునకు ఆమోదం తెలిపింది. 2025-26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి క్వింటాల్ వరిపై రూ.69 పెంచడంతో కనీస మద్దతు ధర రూ.2369కి చేరింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. గత 1011 ఏళ్లలో ఖరీఫ్ పంటలకు ఎంఎస్‌పీ భారీగా పెంచినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ కోసం ఎంఎస్‌పీ పెంపును కేంద్ర క్యాబినెట్ ఆమోదించిందన్నారు. ఆయా పంటలకు ఎంఎస్‌పీ కోసం రూ.2.7లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. రైతులకు వడ్డీ రాయితీ కింద రూ.15,642 కోట్లుతో పాటు అన్నదాతల పెట్టుబడిపై 50శాతం మార్జిన్ ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పేర్కొన్నారు. మరోవైపు, ఏపీలోని బద్వేల్ నెల్లూరు నాలుగు వరుసల రహదారి అభివృద్ధికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,653 కోట్లతో 108.134 కి.మీల పొడవున ఈ రహదారిని అభివృద్ధి చేయనుంది. బద్వేల్‌లోని గోపవరం నుంచి నెల్లూరు జిల్లాలోని గురివిందపూడి వరకు నిర్మాణం చేపట్టే ఈ కారిడార్‌తో కృష్ణపట్నం పోర్టుకు ప్రయాణ దూరం



దాదాపు 33.9 కిలోమీటర్లు తగ్గనుంది. అలాగే, ఈ కారిడార్ నిర్మాణంతో భారీగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కేంద్రం తెలిపింది.

*** ఏ పంటకు ఎంఎస్‌పీ ఎంత పెంచారంటే..**

వరి సహా మొత్తం 14 ఖరీఫ్ పంటలకు క్వింటాల్‌పై కనీస మద్దతు ధర(MSP) కేంద్రం పెంచింది. వీటిలో వరి సాధారణ, గ్రేడ్ ఏలకు రూ.69 పెంచగా.. జొన్నలు రూ.328; సజ్జలు రూ.150; రాగులు రూ.596; మొక్కజొన్న రూ.175; కందిపప్పు రూ.450; పెసర రూ.86; మినుములు రూ.400; వేరుశెనగ రూ.480; పొద్దుతిరుగుడు రూ.441; సోయాబీన్ రూ.436; కుసుమలు రూ.579; వలిశలు (గడ్డినువ్వులు) రూ.820; పత్తి రూ.589 చొప్పున కనీస మద్దతు ధరను పెంచారు.

# లిఫ్ట్‌లో ఇరుక్కున్న కుమారుడు.. గుండెపోటుతో తండ్రి మృతి

ఆపదలో చిక్కుకున్న కన్నకొడుకును చూసి తట్టుకోలేకపోయాడో తండ్రి. తన బిడ్డను కాపాడుకోగలనా..? అన్న భయం అతడిని ఉక్కిరిబిక్కిరి చేసింది. తీవ్ర ఆందోళనకు గురై చివరకు తన ప్రాణాలే కోల్పోయాడు. కొన్ని నిమిషాల వ్యవధిలో జరిగిన ఘటన ఓ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జత్కేడీ ప్రాంతంలోని అపార్ట్‌మెంట్‌లో రిషిరాజ్ భట్నాగర్ (51) తన భార్య, ఇద్దరు కుమారులతో కలిసి నివసిస్తున్నారు. సోమవారం రాత్రి తన కుమారుడిని వెతుక్కుంటూ ఇంటి నుంచి కిందికి వచ్చారు. అతడు కనిపించడంతో ఇంటికి వెళ్లమని



చెప్పాడు. దాంతో ఆ పిల్లాడు ఎలివేటర్ ఎక్కగా.. పవర్ కట్ అయింది. తన బిడ్డ అందులో ఇరుక్కుపోయాడని రిషిరాజ్ భయపడిపోయాడు. తీవ్ర ఆందోళనకు గురికావడంతో గుండె పోటుకు గురయ్యాడు. కొన్ని నిమిషాల్లో పవర్ రావడంలో ఆ ఎనిమిదేళ్ల పిల్లాడు క్షేమంగా బయటకు వచ్చాడు. కానీ ఆలోపే ఆ కుటుంబానికి జరగాల్సిన నష్టం జరిగిపోయింది. పడిపోయిన రిషిరాజ్‌ను చూసి, అపార్ట్‌మెంట్ వాసులు వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లారు. కానీ అప్పటికే అతడు మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. ప్రాథమిక వివరాల ప్రకారం.. అతడు గుండెపోటుకు గురయ్యాడని, పోస్టుమార్టం నివేదిక తర్వాత పూర్తి విషయాలు వెల్లడవుతాయని పోలీసులు తెలిపారు. మూడు నిమిషాల్లో పవర్ రావడంతో పిల్లాడు లిఫ్ట్ నుంచి బయటకు వచ్చాడని, పూర్తి క్షేమంగా ఉన్నాడని వెల్లడించారు. సోమవారం రాత్రి 10గంటల సమయంలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

## కళ్లెదుటే శత్రువున్నా వెరవని నారీమణి..

# 'సింధూర్'కు సిసలైన అర్థం నేహా భండారి

జమ్మూ: కంటికి కన్పించేంత దూరంలో శత్రువు.. దాడుల రూపంలో ముంచుకొస్తున్న ముప్పు.. అలాంటి సమయంలో ప్రత్యర్థికి ఎదురొడ్డి పోరాడటం అంటే అంత సులువైన విషయం కాదు. కానీ, ఆమె ఎదురునిలవడమే గాక.. తన సైన్యంతో శత్రుమూకలను తరిమికొట్టింది. ఆమే అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి. ఆపరేషన్ సిందూర్ వేళ ఆమె చూపిన ధైర్య సాహసాలు అసమానం. ఆ సమయంలో అంతర్జాతీయ సరిహద్దుల్లో ఒక బోర్డర్ అవుట్‌పోస్టును కమాండ్ చేసిన ఏకైక మహిళా బీఎస్ఎఫ్ అధికారి ఆమే కావడం విశేషం.

**ఎవరీ నేహా భండారి..?**

ఉత్తరాఖండ్‌కు చెందిన నేహా భండారి 2022లో సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్)లో చేరారు. ఈమెది సైనిక కుటుంబ నేపథ్యం. తాత ఆర్మీలో పనిచేయగా.. తండ్రి సీఆర్పీఎఫ్‌లో పనిచేసి రిటైర్ అయ్యారు. తల్లి కూడా ప్రస్తుతం సీఆర్పీఎఫ్ విభాగంలోనే విధులు నిర్వర్తిస్తున్నారు. వీరి కుటుంబం నుంచి సైన్యంలో చేరిన మూడో తరం వ్యక్తి ఈమె. ప్రస్తుతం జమ్మూలోని అఖ్నూర్ సెక్టార్‌లో అంతర్జాతీయ సరిహద్దు వెంబడి పోస్ట్‌లో అసిస్టెంట్ కమాండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

*** 150 మీటర్ల దూరంలో శత్రువు ఉన్నా..**

నేహా విధులు నిర్వర్తిస్తున్న పోస్ట్‌కు కేవలం 150 మీటర్ల దూరంలోనే పాకిస్థానీ పోస్టు ఉంది. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి తర్వాత నుంచే ఈ సరిహద్దుల్లో అలజడి వాతావరణం కొనసాగిన సంగతి తెలిసిందే. ఇక, 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాక్ రేంజర్లు మన భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకుని కాల్పులకు పాల్పడ్డారు. వాటిని నేహా నేతృత్వంలోని బృందం సమర్థంగా ఎదుర్కొంది. మరో ఆరుగురు మహిళా కానిస్టేబుళ్లతో కలిసి శత్రు దాడిని ఆమె తిప్పికొట్టారు. ''అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో విధులు నిర్వర్తించినప్పటికీ.. చాలా గర్వంగా ఉంది. నా ఆధ్వర్యంలో మూడు పోస్టులు ఉన్నాయి. అక్కడి సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ పాక్ దాడులను ఎదుర్కొన్నాం. శత్రు సైన్యం లొకేషన్లను టార్గెట్ చేసి అందుబాటులో ఉన్న ప్రతి ఆయుధంతో ప్రతిదాడి చేశాం. మా సిబ్బందిలో ప్రతి ఒక్కరూ ఏ మాత్రం వెరవకుండా నిలిచారు. ఎందుకంటే మేం పనిచేస్తున్నది దేశ ప్రజల రక్షణ కోసం'' అని ఆమె పీటీఐతో మాట్లాడుతూ గర్వంగా తెలిపారు. ''పురుష సిబ్బందితో పోలిస్తే మహిళలు ఏమాత్రం తక్కువ కాదని నిరూపించాం.



నాతో పాటు 18-19 మహిళా బోర్డర్ గార్డులు ఉన్నారు. ఇందులో ఆరుగురు గన్ పొజిషన్లలో ఉంటూ శత్రు దాడిని నేరుగా ఎదుర్కొన్నారు. పాక్ వైపు నుంచి వస్తున్న డ్రోన్లు, మోర్టార్ షెల్స్‌ను మేమంతా సమర్థంగా కూల్చేశాం'' అని నేహా వెల్లడించారు. వీరి బృందంపై బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శశాంక్ ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు. ''ఆపరేషన్ సిందూర్ సమయంలో బీఎస్ఎఫ్‌లోని మహిళా సిబ్బంది అద్వితీయ పాత్ర పోషించారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బెటాలియన్ హెడ్‌క్వార్టర్స్‌కు వెళ్లేందుకు వారికి అవకాశం ఉన్నప్పటికీ.. ఫార్వర్డ్ పోస్ట్‌లోనే ఉన్నారు. పురుష సిబ్బందితో సమానంగా విధులు నిర్వర్తించి శత్రువులకు గట్టిగా బుద్ధి చెప్పారు. 'ఆపరేషన్ సిందూర్'కు అసలైన నిదర్శనంగా నిలిచారు'' అని ఆయన ప్రశంసించారు.

# రాజ్యసభకు కమల్‌హాసన్.. ఎంఎన్ఎం-డీఎంకే అధికారిక ప్రకటన

మక్కల్ నీది మయ్యం పార్టీ అధినేత, ప్రముఖ నటుడు కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లనున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో డీఎంకేతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఎంఎన్ఎంకు ఎగువసభ స్థానం కేటాయించారు. ఈ విషయాన్ని డీఎంకే ఎంఎన్ఎం ఖరారు చేశాయి. ఎనిమిది రాజ్యసభ స్థానాలకు జూన్ 19న ఎన్నికలు జరగనున్నాయి. తమిళనాడులో ఆరు, అస్సాంలో రెండు సీట్లు వీటిల్లో ఉన్నాయి. తమిళనాడుకు చెందిన అన్బుమణి రామదాస్, ఎం. షణ్ముగమ్, ఎన్. చంద్రశేగరన్, ఎం.మహమ్మద్ అబ్దుల్లా, పి.విల్సన్, వైగో ఎగువసభ పదవీకాలం జులై 25తో ముగిసింది. ప్రస్తుతం ఆ రాష్ట్ర అసెంబ్లీలో డీఎంకేకు 134 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. దాంతో నాలుగు స్థానాలనూ ఆ పార్టీనే దక్కించుకుంటుందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. విపక్ష ఇండియా కూటమిలో ఎంఎన్ఎం భాగం. గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్ కూటమికి మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒప్పందంలో భాగంగా రాష్ట్రంలోని 39 లోక్‌సభ స్థానాలు, పుదుచ్చేరిలోని ఒక స్థానంలో ఎంఎన్ఎం ప్రచారం చేసింది. 2025 ఎగువసభ ఎన్నికల్లో ఎంఎన్ఎం పార్టీకి రాజ్యసభ



స్థానం ఇచ్చేందుకు డీఎంకే నేతృత్వంలోని కూటమి అంగీకరించింది. ఆయన 2018లో ఎంఎన్ఎం పార్టీని స్థాపించారు. అవినీతి, వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు, గ్రామాల సాధికారత కోసం దీనిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

*** అన్నాడీఎంకే బలం అంతంతే.. భాజపా మద్దతు కీలకం**

అన్నాడీఎంకేకు ప్రస్తుతం తమిళనాడు అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యేల బలంతో ఒక్క రాజ్యసభ ఎంపీ గెలుస్తుంది. ఒకవేళ మరో అభ్యర్థిని కూడా గెలిపించుకోవాలని భావిస్తే అది భాజపా, పీఎంకే ఎమ్మెల్యేల సహకారం తీసుకోవాల్సి ఉంటుంది. భాజపా ప్రస్తుతం అన్నాడీఎంకే పక్షానే ఉంది. ఇరుపార్టీలు సహకరించుకునే అవకాశం ఉంది.

# పాక్ సరిహద్దు రాష్ట్రాల్లో మాక్ డ్రిల్!

పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతాల్లో మే 29న మాక్‌డ్రిల్ నిర్వహించేందుకు భారత ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. గుజరాత్, పంజాబ్, రాజస్థాన్, జమ్మూ కశ్మీర్‌లోని ఆయా జిల్లాల్లో అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన తీరుపై స్థానికులకు అవగాహన కల్పించనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సరిహద్దు రాష్ట్రాలకు కేంద్రం సూచించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న



విషయం తెలిసిందే. ఈ క్రమంలో పౌర సన్నద్ధతపై ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మే 7న దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. అదేరోజు 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన భారత సైన్యం.. పాకిస్థాన్, పీవోకేలపై దాడులు చేసింది. అక్కడి ఉగ్రవాద, సైనిక స్థావరాలను ధ్వంసం చేసింది.




# దేశంలో తొలి ప్రైవేట్ హెలికాప్టర్ తయారీ కేంద్రం కర్ణాటకలో...

బెంగళూరు: దేశంలో తొలి ప్రైవేట్ హెలికాప్టర్ల తయారీ కేంద్రం కర్ణాటకలో ఏర్పాటు కానుంది. యూరప్‌కు చెందిన వైమానిక ఉత్పత్తుల సంస్థ ఎయిర్‌బస్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ (టీఏఎస్ఎల్)లు సంయుక్తంగా కర్ణాటకలోని కోలారు జిల్లాలో హెచ్ 125 తేలికపాటి హెలికాప్టర్ల తయారీ కేంద్రాన్ని త్వరలో ఏర్పాటు చేయనున్నాయి. తొలుత 10 యూనిట్లు, ఆ తర్వాత 20 ఏళ్లలో 500 హెలికాప్టర్ల తయారీ దిశగా దీన్ని విస్తరించనున్నాయి. కోలారులోని వేమగల్ పారిశ్రామిక వాడలో ఏర్పాటయ్యే ఈ కేంద్రంలో హెలికాప్టర్ల తయారీకి స్వదేశీ సాంకేతికతను ఉపయోగిస్తారు. అలా తయారైన వాటిని దేశీయ అవసరాలకు, భారతీయ సైన్యానికి, ఇతర దేశాలకూ సరఫరా చేయనున్నారు. ఫ్రాన్స్, అమెరికా, బ్రెజిల్ తర్వాత హెచ్ 125 హెలికాప్టర్ల తయారీ యూనిట్ స్థాపించే నాలుగో దేశంగా భారత్ నిలవనుంది.

# మీరు ఎవరికైనా చెక్కు ఇస్తున్నారా..

## ఈ తప్పులు అస్సలు చేయకండి.. కొత్త నిబంధనలు

**అన్ని బ్యాంకులకు ఒకే ప్రక్రియ అమలు చేస్తారు. అంటే చెక్ బౌన్స్ కేసు ఏ బ్యాంకుకు సంబంధించినదైనా, అదే విధంగా చర్య తీసుకుంటారు. ఒక వ్యక్తి చెక్కు వరుసగా మూడుసార్లు బౌన్స్ అయితే, బ్యాంకు ఆ ఖాతాను కూడా స్తంభింపజేయవచ్చు..**



చెక్ బౌన్స్‌కు సంబంధించిన విషయాలను తీవ్రంగా పరిగణించి, ప్రభుత్వం నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం, 1881లో పెద్ద మార్పులు చేసింది. ఇవి ఏప్రిల్ 1, 2025 నుండి అమల్లోకి వచ్చాయి. ఈ మార్పులు మోసాలను నిరోధించడం, చెల్లింపు వ్యవస్థను పారదర్శకంగా చేయడం, ఫిర్యాదులను త్వరగా పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ మార్పులు, ప్రజలపై వాటి ప్రభావం గురించి తెలుసుకుందాం.

కొత్త చట్టం ప్రకారం.. చెక్ బౌన్స్ కేసులలో దోషికి ఇప్పుడు మునుపటి కంటే కఠినంగా శిక్ష ఉంటుంది. చట్టంలోని సెక్షన్ 138 ప్రకారం.. చెక్కు బౌన్స్ అయితే, నిందితుడికి రెండేళ్ల వరకు జైలు శిక్ష, చెక్కు మొత్తానికి రెండింతలు జరిమానా విధించవచ్చు.దీనితో పాటు కోర్టులో పెండింగ్‌లో ఉన్న చెక్ బౌన్స్ కేసుల విచారణ కూడా గతంలో కంటే వేగంగా జరుగుతుంది. ఇలాంటి కేసులను త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం డిజిటల్ ట్రాకింగ్ వ్యవస్థను కూడా అమలు చేసింది. ఫాస్ట్ ట్రాక్ కోర్టులో కేసులను విచారించిన తర్వాత నిర్ణయాలు కూడా త్వరగా తీసుకుంటున్నారు.గతంలో చెక్కు బౌన్స్ అయిన నెలలోపు ఫిర్యాదుదారుడు ఫిర్యాదు చేయాల్సి ఉండేది. ఇప్పుడు దానిని మూడు నెలలకు పొడిగించారు. అంటే ఫిర్యాదుదారుడు తన పక్షాన్ని ప్రదర్శించడానికి ఎక్కువ సమయం లభిస్తుంది. దీనితో పాటు, ఇప్పుడు చెక్ బౌన్స్‌కు సంబంధించిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో చేయవచ్చు. అలాగే డిజిటల్ ఆధారాలు కూడా గుర్తిస్తారు. దీనివల్ల ఫిర్యాదు చేయడం సులభం అవుతుంది.అన్ని బ్యాంకులకు ఒకే ప్రక్రియ అమలు చేస్తారు. అంటే చెక్ బౌన్స్ కేసు ఏ బ్యాంకుకు సంబంధించినదైనా, అదే విధంగా చర్య తీసుకుంటారు. ఒక వ్యక్తి చెక్కు వరుసగా మూడుసార్లు బౌన్స్ అయితే, బ్యాంకు ఆ ఖాతాను కూడా స్తంభింపజేయవచ్చు.

**ఇలా మిమ్మల్ని మీరు కాపాడుకోండి:**

- చెక్ బౌన్స్ కాకుండా ఉండటానికి మీ ఖాతాలో తగినంత బ్యాలెన్స్ ఉంచుకోండి.
- చెక్కుపై తేదీ, గ్రహీత పేరును సరిగ్గా పూరించండి.
- మంచి నాణ్యత పెన్నును ఉపయోగించండి.
- మీ బ్యాంక్ స్టేట్‌మెంట్‌లను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉండండి.

# భారీగా పెరిగిన బంగారం ధరలు..

**నెల కింద తులం బంగారం ధర రికార్డు స్థాయిలో లక్ష రూపాయలు దాటింది. అయితే చూస్తుండగానే బంగారం ధరలు తగ్గినట్లే తగ్గి.. మళ్లీ పెరుగుతున్నాయి.. లక్ష దాటిన తర్వాత స్వచ్ఛమైన బంగారం ధర 95 వేల వరకు వచ్చింది.. ఆ తర్వాత ఇటీవల మళ్లీ ధరలు పెరుగుతున్నాయి.. మళ్లీ బంగారం ధర 99వేలకు చేరువైంది..**



లక్ష దాటిన తర్వాత స్వచ్ఛమైన బంగారం ధర 95 వేల వరకు వచ్చింది.. ఆ తర్వాత ఇటీవల మళ్లీ ధరలు పెరుగుతూ వస్తున్నాయి.. తాజాగా మళ్లీ బంగారం ధర 99వేలకు చేరువైంది.. మంగళవారం బంగారం ధరలు భారీగా పెరిగాయి. 10 గ్రాముల బంగారంపై రూ.490 మేర ధర పెరిగింది.. దేశీయంగా ఇవాళ 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.490 మేర పెరిగి.. రూ.98,130గా ఉంది.. 22 క్యారెట్ల పసిడి ధర రూ.450 మేర ధర పెరిగి.. రూ.89,950 గా ఉంది..మంగళవారం ఉదయం బులియన్ మార్కెట్ ప్రకారం.. ప్రస్తుత ధరలు ఎలా ఉన్నాయో చూడండి..హైదరాబాద్ 24 క్యారెట్ల బంగారం ధర రూ.98వేల 130 రూపాయిలుగా ఉంది. 22 క్యారెట్ల బంగారం ధర రూ.89వేల 950 రూపాయిలుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.1,11000లుగా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,130గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 89,950లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,11,000 లుగా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,280గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.90,100లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,00,000లుగా ఉంది.

# ఆర్సీబీ ఫైనల్‌కు చేరుకోవడం పక్కా..



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఐపీఎల్ 2025 సీజన్ లీగ్ దశను లక్నో జట్టుపై 6 వికెట్ల తేడాతో చారిత్రాత్మక విజయంతో ముగించింది. ఐపీఎల్ లీగ్ దశలోని చివరి మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టుపై 228 పరుగుల లక్ష్యాన్ని ఆర్సీబీ విజయవంతంగా ఛేదించింది. ఇది ఇప్పటివరకు ఆర్సీబీకి ఐపీఎల్ చరిత్రలో అతిపెద్ద విజయవంతమైన పరుగుల వేట కావడం గమనార్హం. ఇప్పుడు ఆర్సీబీ జట్టు మే 29న జరిగే ప్లేఆఫ్స్ క్వాలిఫయర్-1 మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ జట్టుతో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే నేరుగా ఫైనల్‌కు చేరే అవకాశం ఉంటుంది. మరోవైపు ఆర్సీబీ జట్టుకు ముల్లన్‌పూర్‌లోని స్టేడియంలో పంజాబ్ కింగ్స్ జట్టుపై మంచి రికార్డు కూడా ఉంది.

**ముల్లన్‌పూర్‌లో ఆర్సీబీపై దారుణంగా ఓడిన పంజాబ్**

శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో ఆడుతున్న పంజాబ్ కింగ్స్ జట్టు ఐపీఎల్ 2025 సీజన్‌లో లీగ్ దశలో పాయింట్ల పట్టికలో మొదటి స్థానంలో నిలిచింది. అదే సమయంలో పంజాబ్ కింగ్స్ ముల్లన్‌పూర్‌లోని స్టేడియంలో క్వాలిఫయర్-1 మ్యాచ్ ఆడాల్సి ఉంది. అది పంజాబ్ కింగ్స్ జట్టు హోంగ్రౌండ్ కూడా. ఈ సీజన్‌లో ఆ మైదానంలో పంజాబ్ కింగ్స్ ప్రదర్శన ప్రత్యేకంగా ఏమీ లేదు. పంజాబ్ కింగ్స్ ఇక్కడ ఆడిన మొత్తం 4 మ్యాచ్‌లలో రెండింటిలో ఓడిపోయింది. అదే సమయంలో వారు ఏప్రిల్ 20న లీగ్ దశలో ఈ మైదానంలో ఆర్సీబీతో కూడా ఆడారు. ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ 7 వికెట్ల తేడాతో దారుణంగా ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ జట్టు 20 ఓవర్లలో 157 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆర్సీబీ 18.5 ఓవర్లలో లక్ష్యాన్ని చేరుకుంది. అటువంటి పరిస్థితిలో ఆర్సీబీ మరోసారి పంజాబ్ కింగ్స్ జట్టును ఓడించే అవకాశం ఉంది.

**ఈ సీజన్‌లో అద్భుతంగా రాణించిన ఆర్సీబీ**

ఇప్పటివరకు ఐపీఎల్ చరిత్రలో జట్లు తమ సొంత మైదానంలో ఆధిపత్యం చెలాయిస్తున్నట్లు కనిపిస్తున్నప్పటికీ ఈ సీజన్‌లో ఆర్సీబీ ఇంతకు ముందు ఏ జట్టు చేయని పనిని చేసింది. ఆర్సీబీ ప్రత్యర్థి జట్ల మైదానాల్లో ఆడిన 7 మ్యాచ్‌ల్లోనూ గెలిచింది. కాబట్టి క్వాలిఫయర్-1 మ్యాచ్‌లో కూడా ఆర్సీబీ నుంచి ఇలాంటి ప్రదర్శనను ఆశించవచ్చు. పంజాబ్ కింగ్స్ జట్టుపై ఆర్సీబీ హెడ్ టు హెడ్ రికార్డు గురించి చెప్పాలంటే.. రెండు జట్ల మధ్య మొత్తం 35 మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో పంజాబ్ కింగ్స్ జట్టు 18 మ్యాచ్‌లు గెలిచింది. ఆర్సీబీ జట్టు 17 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది.

# ఛాంపియన్ గా ఒడిశా వారియర్స్

**మహిళల హాకీకీ ఊతమిచ్చేందుకు రీసెంట్ గానే ఉమెన్స్ హాకీ ఇండియా లీగ్ (డబ్ల్యూహెచ్ఐఎల్) తొలి ఎడిషన్ ను నిర్వహించిన సంగతి తెలిసిందే. అయితే ఈ లీగ్ లో ఒడిశా వారియర్స్ టీమ్ ఛాంపియన్‌గా అవతరించింది. తుది పోరులో జేఎస్‌డబ్ల్యూ సూర్మా హాకీ క్లబ్ జట్టును ఒడిశా వారియర్స్ 2-1 గోల్స్ తేడాతో ఓడించింది.**

రెండు వారాల పాటు సాగిన ఈ టోర్నీలో నాలుగు ఫ్రాంఛైజీలు పోటీ పడ్డాయి. ఢిల్లీ ఎస్‌జీ పైపర్స్, ఒడిశా వారియర్స్, బెంగాల్ టైగర్స్, సూర్మా హాకీ క్లబ్ బరిలోకి దిగాయి. రాంచీలోని జైపాల్ సింగ్ హాకీ స్టేడియం వేదికగా ఈ పోటీలను నిర్వహించారు.వీటిలో నేహా గోయల్ సారథ్యంలోని ఒడిశా వారియర్స్ - సలీమా టెటె సారథ్యంలోని సూర్మా క్లబ్ జట్టు ఫైనల్ లో తలపడ్డాయి. ఈ పోరులో పెన్నీ స్క్విబ్ 28వ నిమిషంలో ఏకైక గోల్ అందించగా.. రుతుజా దాదాసో పిసాల్ 20వ, 56వ నిమిషాల్లో రెండు గోల్స్ చేసి ఒడిశా వారియర్స్ విజయంలో కీలకంగా వ్యవహరించింది.ఈ విజయంతో ఒడిశా వారియర్స్‌కు రూ. కోటి 50 లక్షల ప్రైజ్‌మనీని అందించారు. రన్నరప్ గా నిలిచిన సూర్మా క్లబ్‌కు రూ.కోటి నగదు బహుమతి ఇచ్చారు. మూడో స్థానంలో నిలిచిన బెంగాల్ టైగర్స్ జట్టుకు రూ. 50 లక్షలు అందించారు.పూనియాకు వరించగా.. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు జ్యోతికి దక్కాయి. ఈ ఇద్దరూ సూర్మా హాకీ క్లబ్ కు చెందినవారే. ఒడిశా వారియర్స్‌కు చెందిన యిబ్బీ జాన్సెన్, సూర్మా హాకీ క్లబ్‌కు చెందిన చార్లోటి ఎంగ్లెబెర్ట్ టోర్నీ టాప్ స్కోరర్స్‌గా నిలిచారు.



# దీపికా అతనికి కౌంటరిచ్చిందా



బాలీవుడ్ నటి దీపికా పదుకొణె కు ఎంత పెద్ద ఫాలోయింగ్, స్టార్‌డమ్ ఉందనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆమె ఒక సినిమాలో నటిస్తుందంటే ఆ సినిమాకు ఎంతో హైప్ వచ్చేస్తుంది. బాలీవుడ్ నటి దీపికా పదుకొణె కు ఎంత పెద్ద ఫాలోయింగ్, స్టార్‌డమ్ ఉందనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆమె ఒక సినిమాలో నటిస్తుందంటే ఆ సినిమాకు ఎంతో హైప్ వచ్చేస్తుంది. అంతేకాదు, దీపికా ఏ విషయాన్నైనా మొహమాట పడకుండా మొహం మీదే చెప్పేస్తూ ఉంటుంది. అయితే గత రెండ్రోజులుగా సోషల్ మీడియాలో దీపికా పేరు తెగ వినిపిస్తోంది. దానికి కారణం ప్రభాస్ సినిమా. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ చేయబోయే పాన్ ఇండియా సినిమా స్పిరిట్ లో ముందు దీపికా పదుకొణె నటిస్తుందని అందరూ అనుకున్నారు. కానీ ఇప్పుడు ఆ ప్లేస్ లోకి సడెన్ గా త్రిప్తి డిమ్రి వచ్చింది. ఈ విషయంలో గత కొన్నాళ్లుగా వార్తలు రాగా రీసెంట్ గా సందీప్ రెడ్డి కూడా ఈ విషయంపై మాట్లాడి దీపికా పేరు హైలైట్ అయ్యేలా చేశాడు. తన సినిమాను లీక్ చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ సందీప్ మాట్లాడిన మాటలు దీపికాను ఉద్దేశించే అని నెటిజన్లు అభిప్రాయ పడుతుండగా, ఇప్పుడు తాజాగా దీపికా పదుకొణె నిజాయితీ గురించి మాట్లాడి మరోసారి వార్తల్లోకెక్కింది. తాజాగా ఓ ఫ్యాషన్ షో లో పాల్గొన్న దీపికా తానెప్పుడూ తన మనసు చెప్పేదే వింటానని ఈ సందర్భంగా దీపికా పదుకొణె చెప్పుకొచ్చింది. లైఫ్ లో బ్యాలెన్స్ గా ఉండాలంటే నిజాయితీ అనేది ఎంతో ముఖ్యమని, తాను అన్నింటికంటే మొదటిగా ఎక్కువ ప్రాధాన్యతను దానికే ఇస్తానని, కష్టమైన సిట్యుయేషన్స్ లో కూడా తాను తన మనసు మాటే వింటానని, ఆ తర్వాతే డెసిషన్స్ తీసుకుంటానని, ఎలాంటి సిట్యుయేషన్స్ ను అయినా ఎదుర్కొనే సత్తా తనకుందని దీపికా చెప్పారు. అయితే దీపికా ఈ వ్యాఖ్యలు చేయడానికి కారణం ఆ డైరెక్టర్ చేసిన కామెంట్సేనని కొందరు అభిప్రాయ పడుతున్నారు.

# స్పీడ్ మీదున్న మెగా మేనల్లుడు



మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ చివరిగా తన మామయ్య, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో కలిసి బ్రో అనే సినిమా ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఈ సినిమా అనుకున్న స్థాయిలో సక్సెస్ అందుకో లేకపోయినా పరవాలేదు అనిపించుకుంది. ఇక ఈ సినిమా తర్వాత పవన్ కళ్యాణ్ రాజకీయాలలో ఎంతో బిజీగా మారిపోయారు. ఇక సాయి ధరమ్ తేజ్ సంబరాల యేటిగట్టు అనే సినిమాకు కమిట్ అయిన విషయం తెలిసిందే.రోహిత్ కేఎదర్శకత్వంలో ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై కే నిరంజన్ రెడ్డి చైతన్య రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషలలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సిద్ధమవుతున్నారు. ఇక ఈ సినిమాలో సాయి దుర్గ తేజ్ సరసన కోలీవుడ్ ముద్దుగుమ్మ ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్గా నటిస్తున్న విషయం తెలిసిందే. ఇక ఈ సినిమాలో సీనియర్ నటుడు శ్రీకాంత్ కీలకపాత్రలో నటిస్తున్నారు.

### ఇది కదా డెడికేషన్ అంటే..

ఇలా ఈ సినిమా ఇప్పటికే 120 రోజుల పాటు షూటింగ్ పనులను జరుపుకుంది. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి 75% షూటింగ్ పనులు పూర్తి అయ్యాయని, తాజాగా చిత్ర బృందం తెలిపారు. 120 రోజులలో 75% షూటింగ్ పూర్తి కావడం అంటే ఈ సినిమా విషయంలో చిత్ర బృందం ఎంతటి శ్రద్ధ వహిస్తున్నారో స్పష్టమవుతుంది. ఇక ఈ సినిమా సాయి తేజ్ కెరియర్లో అద్భుతమైన చిత్రంగా నిలిచిపోతుందని తెలుస్తోంది. ఇక త్వరలోనే సినిమాకు సంబంధించి వరుస అప్డేట్స్ విడుదల చేయడానికి మేకర్స్ కూడా సిద్ధమవుతున్నారు. ఈ సినిమాపై ఎన్నో అంచనాలు ఉన్నప్పటికీ ప్రేక్షకులను కాస్త నిరాశపరిచింది.మరి ఈ సినిమాతో సాయి తేజ ఎలాంటి సక్సెస్ అందుకుంటారో తెలియాల్సి ఉంది.

# కన్నప్ప న్యూ ట్రెండ్..

## 'శ్రీకాళహస్తి'లో విష్ణు కుమార్తెల

# స్పెషల్ సాంగ్



మంచు విష్ణు మంచు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భారీ మైథలాజికల్ మూవీ 'కన్నప్ప' ఇప్పటికే మంచి హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ సినిమాతో తన కలను సాకారం చేసుకుంటున్న విష్ణు, ప్రమోషన్ విషయంలోనూ తనదైన శైలిలో ముందుకెళ్తున్నారు. ఇటీవల అమెరికాలో ప్రత్యేక టూర్ చేసి అక్కడి ప్రేక్షకులకు 'కన్నప్ప' విశిష్టతను వివరించిన విష్ణు, ఇప్పుడు మరోసారి అందరి దృష్టిని ఆకర్షించేలా చేశారు.మే 28న కాశీ విశ్వనాథ ఆలయంలో 'కన్నప్ప' చిత్రం నుంచి వచ్చిన స్పెషల్ సాంగ్ 'శ్రీ కాళ హస్తి'ను ఆవిష్కరించారు. ఈ పాటను విష్ణు కుమార్తెలు అరియానా, వివియానా ఆలపించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత మోహన్ బాబు, దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్, రచయితలు తోట ప్రసాద్, ఆకుల శివ, అర్పిత్ రాంకా తదితరులు పాల్గొన్నారు. కాశీలోని పవిత్ర ఆలయంలో ఈ పాటను విడుదల చేయడం వల్లే దానికొక ప్రత్యేకత వచ్చిందనే చెప్పాలి.ఈ పాటకు మ్యూజిక్ డైరెక్టర్ స్టీఫెన్ దేవస్సీ స్వరాలు సమకూర్చారు. ఈ పాట వినగానే భక్తి, శ్రద్ధ, భావోద్వేగాలు అలుముకుంటాయి. ప్రముఖ కవి సుద్దాల అశోక్ తేజ రాసిన ఈ సాహిత్యం శ్రీ కాళహస్తి దేవాలయం యొక్క పౌరాణిక, ఆధ్యాత్మిక నేపథ్యాన్ని ఎంతో అందంగా వివరించింది. ఈ పాట కేవలం ఒక లిరికల్ సాంగ్ కాదు, ఓ ఆధ్యాత్మిక అనుభూతి అని అభిమానులు అంటున్నారు. అరియానా, వివియానా ఆలపన మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వారి స్వరాల్లో వచ్చే పవిత్రత, అమాయకత పాటకు మరింత బలం చేకూర్చింది. చిన్నవయసులోనే ఇలా ఓ మైథలాజికల్ మూవీ కోసం గానం చేయడం అరుదైన అవకాశం. పాట చిత్రీకరణలోనూ చాలా శ్రద్ధ పెట్టారు. ఈ పాటను కాశీలో విడుదల చేయడమ వల్ల భక్తులంతా దీన్ని ఆధ్యాత్మిక పంథాలో స్వీకరిస్తున్నారు. 'శ్రీ కాళ హస్తి' ఆలయ విశిష్టతను ప్రపంచానికి తెలియజేయాలన్న ఉద్దేశంతో ఈ పాట రూపొందించారని సినిమా బృందం పేర్కొంది. 'కన్నప్ప' చిత్రానికి సంగీతంగా, విజువల్‌గా, ఆధ్యాత్మికంగా ఓ కొత్త కోణాన్ని చూపించే ఈ పాట, భవిష్యత్ తరాలకు శ్రీ కాళ హస్తి ఆలయం విశిష్టతను గుర్తు చేస్తూ నిలిచిపోతుందని విశ్వసిస్తున్నారు.

# అరుదైన జోడీ..
# అరుదైన కలయిక..



దేవరలో నటించిన జాన్వీ రామ్‌చరణ్ సరసన పెద్ది అనే భారీ చిత్రంలో నటిస్తోంది. ఉప్పెన బుచ్చిబాబు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. పెద్ది తర్వాతా జాన్వీ లైనప్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. కొంత గ్యాప్ తర్వాత మరో బాలీవుడ్ చిత్రానికి సంతకం చేసింది. కరణ్ జోహార్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో టైగర్ ష్రాఫ్ సరసన జాన్వీ కథానాయికగా నటిస్తుంది. గుడ్ న్యూజ్, జగ్ జగ్ జీయో వంటి కమర్షియల్ చిత్రాల్ని అందించిన దర్శకుడు రాజ్ మెహతా ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తారు. కరణ్ జోహార్ ధర్మ ప్రొడక్షన్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో దీనిని నిర్మించనుంది. లాగ్ జా గేల్ అనే టైటిల్‌ని ఎంపిక చేసుకున్నారు. ఈ చిత్రంలో మొదటిసారి టైగర్ ష్రాఫ్ - జాన్వి కపూర్ జంటగా కనిపించడం ఆసక్తిని కలిగిస్తోంది. జాన్వీ, టైగర్ ఇద్దరికీ కథ బాగా నచ్చింది. వెంటనే అంగీకరించారని కరణ్ తెలిపారు. ఇందులో భారీ యాక్షన్ కి ఆస్కారం ఉన్నా కానీ, లవ్ ఎలిమెంట్స్ ఎమోషన్స్ కి ఆస్కారం ఉందని వెల్లడించారు. చాలా చర్చల తర్వాత కథను ప్రతిబింబించేలా -లాగ్ జా గేల్-అనే టైటిల్‌ను ఎంచుకున్నారు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.